305/67

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
ఉదయం
హైదరాబాదు
గురువారం
23-11-1978
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post Without Prepayment

HYDERABAD EDITION
సంపుటం: 65
సంచిక: 218
పుటలు: 6
వెల: 30 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

భద్రత ప్రధమం!
ఉత్తమమైనవి కొనండి
BISON BRAND
కార్గో టార్పాలిన్స్
ఉత్పత్తిదార్లు: కార్గో టార్పాలిన్ ఇండస్ట్రీస్
పోస్టు బాక్స్ నెం. 6566, బెంగుళూరు-2.
ఫోన్: 69540, 67296.

78-83 రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి రు. 3966 కోట్లకు పెంపు

మంత్రివర్గం నిర్ణయం: విద్యుత్, నీటి పారుదల, సాంఘిక సంక్షేమ పథకాలపై హెచ్చు వ్యయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 22

1978 నుంచి 1983 వరకూ రాష్ట్ర ప్రణాళికా వ్యయం రు. 3966 కోట్లు ఉండాలని రాష్ట్ర మంత్రివర్గం ఇవాళ నిర్ణయించిందనీ, క్రితిటి ప్రణాళిక రు: 1500 కోటు ఉన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి డా: మర్రి చెన్నారెడ్డి మంత్రి వర్గ సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ సవివాల యులకి చెప్పారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు "ఇంతకు ముందు ప్రణాళికలో సాంఘిక సంక్షేమ కార్య క్రమాలకు మొత్తం వ్యయంలో 12 6 శాతమే ఉండేది. ఇప్పుడు దానిని 23 6 శాతానికి అనగా ద్విగుణీకృతం చేశాము. నీటిపారుదల, విద్యుచ్ఛక్తికి ఇది వరకు రు. 65. 5 శాతం కేటాయింపు ఉండేది. దానిని ఇప్పుడు 50. 2 శాతానికి తగ్గించాము.

ఇంతకు పూర్వం కన్నా సాంఘికసంక్షేమ కార్య క్రమాలను ఇప్పుడు హెచ్చుగా పెట్టిస్తాము. ఈ ప్రణాళిక ముసాయిదాను కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి సమర్పి

(3-వ పేజీ చూడుడు)

పార్లమెంటుహౌస్ వద్ద అరెస్టులు

న్యూఢిల్లీ, నవంబరు 22:

పార్లమెంటు భవనం సమీపంలో అమలులో ఉన్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు కిసాన్ సంఘర్షణ సమితికి చెందిన 35 మంది వలంటీర్లను అరెస్టు చేశారు. వీరిలో ముప్పైమంది స్త్రీలు, ఇద్దరు పురుషులు.

సమైక్య కాంగ్రెస్‌లో చేరడానికి బ్రహ్మానందరెడ్డి సుముఖత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
న్యూఢిల్లీ, నవంబరు 22:

శ్రీమతి ఇందిరాగాంధికి అధికారాన్ని కల్పించే సమైక్య కాంగ్రెస్‌లో చేరడానికి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎట్టకేలకు సమాధానపడ్డారు.

అసలు కాంగ్రెసులో శ్రీమతి ఇందిరాగాంధి ఆటలు సాగకుండా చేసి, చివరికి పార్టీ నుండి వీలిపోయి ఇందిరాకాంగ్రెస్ అనే పేరుతో ఆమె సొంత పార్టీ ఏర్పాటు చేసుకోవానికి ఈయనే కారకులన్నది ఇక్కడ గమనార్హం. ఇప్పుడీయన కాంగ్రెసులో సమైక్యతావాదులను బలపరుస్తున్నారు.

దేశంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను మారిన రాజకీయ పరిస్థితిలో ఉభయకాంగ్రెసుల సమైక్యతా యత్నాన్ని బలపరచడం తప్ప వేరే గత్యంతరం లేదని తమ సహచరులతో శ్రీ రెడ్డి అన్నట్లు తెలుస్తోంది.

ఏడేండ్లకుపైగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, అనంతరం కేంద్రంలో డేప్యూటీ మంత్రిగా, కాంగ్రెస్ అధ్యక్షుడుగా, ఆంధ్రులందరికీ నాయకుడుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న శ్రీబ్రహ్మానందరెడ్డి, రాజకీయంగా తమను చాలా కొద్దిమంది మాత్రమే బలపరుస్తున్న వారు ఉన్నారని ఇప్పుడు గ్రహించారు.

రాష్ట్రంలో శాసనసభకు జరిగిన ఇటీవలి ఎన్నికలప్పుడు అధికారంలో ఉన్న తమపార్టీ ఎన్నికలలో అనేక పోటములను చవిచూడటమే గాక, పార్టీ టిక్కట్టుపై ఎన్నిక అయిన వారిలో మూడింట రెండు వంతుల మంది ఇందిరాకాంగ్రెసులో చేరకపోవడం కూడా ఆయనకు తెలియని విషయం కాదు. అంతే కాక హరిజనులు, పేదవర్గాల ప్రజలు ఇందిర నాయకత్వాన్నే గుడ్డిగా బలపరుస్తున్నారు. ఇక జనతాపార్టీని చూద్దామా జాతీయ స్థాయిలో రాజకీయ శక్తులను కూడ గట్టుకురావడంలో విఫలమైందనే చెప్పవచ్చు. ఈ పరిస్థితిలో తాము, తమ అనుయాయులు ఇందిరాగాంధితో చేరిపోవడమే మంచిదని, అప్పుడే రాజకీయంగా తమ భవిష్యత్తు సుస్థిరం కాగలదని శ్రీ రెడ్డి భావిస్తున్నారు.

ఇదివరలో ఆదికారాన్ని చవిచూచి బాగా బలపడి, చాలా కాలం సుఖాలనుభవించిన కాంగ్రెస్‌వాదులు ఇంకెందరో ఉన్నారు. అయితే వారంతా ఏదో ఆదర్శాల కోసం పోరాడి అనకాశాలు జారవిడుచుకునే స్థితిలో లేరు. కనుక వారు ఇప్పుడు పోరాటాన్ని విరమించి కొత్తగా ఏర్పాటుకాబోయే సమైక్య కాంగ్రెసులో చేరడానికి ఇదే తరుణమని, అప్పుడు అది ఇందిరకు లొంగినట్లు కాబోదని వారు భావిస్తున్నారు. పరిస్థితులను బట్టి ఎలా వ్యవహరించాలో శ్రీ బ్రహ్మానందరెడ్డికి బాగా తెలుసునేదీ ఇక్కడే అర్థం అవుతుంది.

పోతే ఒకప్పుడు తమ రాజకీయ ప్రత్యర్థి అయిన డా. మర్రి చెన్నారెడ్డి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినందున, రాష్ట్రంలో పరిస్థితిని అస్తవ్యస్తం చేసి బలం పుంజుకోడానికి తగిన సమయాన్ని ఆయన సమకూర్చుకోగలరేమో ముందు చూడాల్సి ఉంది.

రాష్ట్ర ఎం.పి.ల సమావేశం

ఇది ఇలా వుండగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు ఈరోజు ఉదయం ఇక్కడ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన సమావేశమై కాంగ్రెసువాదుల సమైక్యతకు ఇందిర పిలుపుకు హర్షం ప్రకటించారు. శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, కొమ్మారెడ్డి సూర్యనారాయణ, కె. ఎస్. నారాయణ, మామిడిపూడి ఆనందం, వెనిగళ్ల సత్యనారాయణ, జి. మల్లికార్జునరావు ఈసమావేశానికి హాజరయిన వారిలో ఉన్నారు. కాంగ్రెస్ కార్యవర్గానికి తమ ఈ అభిప్రాయాన్ని తెలియచేయవలసిందిగా శ్రీ బ్రహ్మానందరెడ్డిని వారు కోరారు.

లోక్‌సభలో రాష్ట్రానికి చెందిన 12 మంది కాంగ్రెస్ సభ్యులలో సమైక్య కాంగ్రెసులో పదిమంది చేరతారని అనుకుంటున్నారు. పోతే నసీమిరా అలా చేరకూడదనే వారు ఇద్దరే కనిపిస్తున్నారు. శ్రీ రాజారామేశ్వరరావు, శ్రీ కిశోర్ చంద్రదేవ్. పోతే రాజ్యసభలో శ్రీ కె. వి. రఘునాథరెడ్డి తప్పనిగతావారంతా సమైక్యకాంగ్రెసులో చేరవచ్చు.

అమ్మాయిలను వేధిస్తే జరిమానా, జైలు

హైదరాబాదు, నవంబరు 22:

ఆంధ్రప్రదేశ్‌లో కూడా లాంబాయిలో లాగా అమ్మాయిలను వేధించడాన్ని గుర్తించదగిన నేరంగా పరిగణించాలని రాష్ట్ర మంత్రివర్గం బుధవారం నిర్ణయించింది.

ఇందుకు ఆంధ్రప్రదేశ్ పటణాల న్యూసెన్సు చటాన్ని సవరించి అలా అమ్మాయిలను వేధించే వారిని కటినంగా శిక్షించేందుకు వీలు కల్పించాలని నిశ్చయించింది. పోలీసువారి సాక్ష్యం ఆధారంగా ఈ నేరాలను గుర్తించి, ప్రాసిక్యూషన్‌కు వీలు కల్పిస్తారు. నేరం ఋజువయితే రు. 50 జరిమానా, 8 రోజుల కైదుశిక్ష విధించేందుకు ఇందులో వీలుంటుంది.

డిశంబరు 15న గీతకార్మికుల ధర్నా

హైదరాబాదు, నవంబరు 22:

చెట్లపన్ను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఆర్డినెన్సుకు నిరసన డిశంబరు 15వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో గీతకార్మికులు ధర్నా నిర్వహించగలరని సంఘాధ్యక్షుడు శ్రీ బి. ధర్మ భిక్షం ఒక ప్రకటనలో తెలిపారు.

వివిధ రంగాలకు కేటాయింపులు

కొత్త ప్రణాళికలో వివిధ రంగాలకు కేటాయింపులు ఈవిధంగా ఉన్నాయి. (బ్రాకెట్లలోని బొదవ ప్రణాళికకు చెందినవి)

వ్యవసాయం: రు. 381.29 కోట్లు (77 01 కోట్లు)., సహకారం: రు. 64.94 కోట్లు (రు. 18.99) నీటిపారుదల: రు. 955 50 (రు. 286.4) విద్యుచ్ఛక్తి: రు. 1035.87 కోట్లు (రు. 398.18) పరిశ్రమలు రు. 84.20 కోటు (రు. 16.1) గ్రామీణ, చిన్న పరిశ్రమలు: రు. 95.34 కో. (రు 11 64), రవాణా రు. 32.65 కోట్లు (రు. 8 08) చిన్ననీటిపారుదలు: రు. 11.33 (1 77) రోడ్లు భవనాలు: రు. 167.33 కోట్లు (రు. 27.30) రోడ్డు రవాణా: రు 104 10 (63.14) సాంఘిక సేవా పథకాలు రు. 936.52 కోట్లు (రు. 131.97) దీనిలో సాధారణ విద్యకు రు. 99.20, పట్టణాలలో నీటి సరఫరా, డ్రయినేజికి రు. 171.63, గ్రామీణ నీటి సరఫరాకు రు. 113 కోటు, వెనుకబడిన వర్గాలకు రు. 240.75 కోటు కేటాయించారు.

సమితుల పునర్నిర్మాణం వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్ నవంబర్, 22:

పంచాయితీ సమితి పునర్నిర్మాణ ప్రతిపాదనను ప్రస్తుతానికి వాయిదా వేసినట్లు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు మంత్రివర్గ సమావేశానంతరం వెల్లడించారు.

"పంచాయితీ సమితులను తాలూకా పరిధులతో పునర్నిర్మాణంలో చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. అయితే ఇది వెంటనే చేపట్టి నందువల్ల కొన్ని ఇబ్బందులు, మార్పులు, చేర్పులు, చాలా రాగలవని శాసన సభ్యులే గాక ఇతరులు గూడా ప్రభుత్వానికి సూచించారు. అందువల్ల పూర్వపు ఉండిన 321 పంచాయితీ సమితులకు యథా పూర్వకంగానే ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరుపాలని మంత్రివర్గం నిశ్చయించింది. స్థానిక సంస్థలకు ఎన్నికలు ప్రస్తుతం ఉన్న ఏర్పాటు ప్రకారమే జరుగుతుంది. అయితే పంచాయితీలకు మాత్రం 500 జనాభా ప్రతి నదికగా గాక 300 జనాభా ఉన్న 18 ఏళ్ళ వయస్సుగల "వోటర్లు" ప్రతి పదిక మీదే ఎన్నిక జరిపిస్తాము. ప్రస్తుతానికి పునర్నిర్మాణ ప్రతిపాదన నిలుపుదల చేయ బడింది."

గృహనిర్మాణ కార్యక్రమం

"రాష్ట్రంలో ఉండే గృహ నిర్మాణ కార్యక్రమాలు అన్నీగూడా ఏకోన్ముఖంగా జరిపించడానికి ఒక ప్రత్యేక డైరెక్టరేటును ఏర్పాటు చేసి, డైరెక్టర్‌ను నియమించి నిర్వహించ దలిచాము. పట్టణాలు, గ్రామాలలో బలహీన వర్గాలకు, హరిజనులకు చేస్తున్న నిర్మాణాలు వివరంగా పరిశీలించాము. ఇకముందు నిర్మాణం మూడురకాలుగా విభజించాము. 200 నుంచి 500 వరకు రూపాయల వ్యయంతో విశాఖ జిల్లాలో ఎలే కొంత ద్రవ్యం, కొంతవస్తు సరఫరాతో ఏడాదికి లక్ష పాకల నిర్మాణానికి సహాయం చేస్తాము. నేను విశాఖ జిల్లాల్లో రెండు, మూడు కాలనీలుచూశాను అక్కడ రోడ్లు, నీటి సరఫరా, కార్యక్రమాలు చాలా బాగున్నాయి. పట్టణప్రాంతాలలో ఇంటికి రు. 5,000లు వరకు. బలహీన వర్గాలకు ఇళ్ళ నిర్మాణానికి హడ్కో రుణ సహాయం చేస్తాం. శాశ్వతకం ఇళ్లు ఏటా 50 వేలు నిర్మించ దలిచాము. ఇక గ్రామీణ ప్రాంతాలలో 50శాతమే హడ్కో రుణంగా ఇస్తాం. గృహనిర్మాణ మంత్రులు ఈ మధ్య సమావేశమైనప్పుడు 100 శాతం అప్పు ఇవ్వాలని తీర్మానించారు. మేము కూడా కేంద్ర ప్రభుత్వాన్ని అదేవిధంగా హడ్కో చేత సహాయం చేయించమని అడగాలని నిశ్చయించాము. శాశ్వతకం కూడా ఏటా 50వేల ఇళ్లు కట్ట దలిచాము. ఇందులకి పెట్టుబడి, వడ్డీ, డబ్బుకట్టే వడ్డతుల్లో ప్రభుత్వం కొంత వెనులుబాటు కల్పిస్తుంది. ఇప్పుడు గిరిజనులకు, వెనుకబడిన సంస్థలకు, ఉన్నతాధికార సహాయ సంస్థలు కూడా ఇటువంటి గృహనిర్మాణాలు చేసుకున్నవారికి ఒక్కొక్క గేదెను సరఫరా చేస్తారు. ఇందువల్ల రోజుకొక రూపాయి ఇచ్చుకోవలసి ఉంటుందన్నమాట. అదేమంత పెద్ద కష్టం కాదు. సహాయం పొందిన వారు వారే ఇళ్ళు కటు కొంటారు.

జిల్లాపరిషత్‌లకు హెచ్చు అధికారాలు, వనరులు సమకూర్చడానికి మేము నియమించిన కమిటీ ఒకటి ఉండనే ఉన్నది. ఆ కార్యక్రమం జరుగుతుంది.

"ఆంధ్రలో, తెలంగాణాలో గూడా ప్రభుత్వ కార్యక్రమాలలో ఆంధ్ర పద్ధతి విధానాలే జనవరి 1 నుండి అమలు జరుగుతాయి. ఇందువల్ల ప్రభుత్వ పరిపాలనలో సమర్థత, ఉద్యోగులకు కొంత సౌకర్యాలు కూడా వృద్ధి కాగలవు. ఏది సౌకర్యంగా ఉంటుందో అది ప్రభుత్వం నిర్ణయం చేస్తుంది.

రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు

ఇదివరకు సహకార బ్యాంకులు వ్యవసాయదారులకు ఇచ్చే రుణాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఉన్నది. కాని కోళ్ళు, పాడిపశువుల పరిశ్రమలకు ఇచ్చే రుణాలకు ఈ మినహాయింపు లేదు. ఇకముందు వెంటనే అట్టి సౌకర్యం వాటికి కూడా కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. వాణిజ్య బ్యాంకులు ఇచ్చే రుణాలకు గూడా ఈ సౌకర్యం వర్తిస్తుంది.

హోమియోపతి కళాశాలల విలీనం

"రాజధానిలో ఉన్న జైసూర్య హోమియోపతి కళాశాల, పొట్టిశ్రీరాములు హోమియోపతి కళాశాలను విద్యార్థుల సౌకర్యం కోసం, ప్రమాణాలు పెంచడానికి ఏకం చేయడానికి మంత్రివర్గం నిశ్చయించింది. డిగ్రీ కోర్సులు ప్రారంభించడానికి కూడా నిశ్చయించింది. ఈ విషయంలో మేము విశ్వవిద్యాలయానికి వారి అనుమతి కోసం వ్రాస్తున్నాము.

వక్ఫ్‌బోర్డు రద్దుకు నోటీసు

రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డు చేసిన అసమర్థతకు, చేసిన తప్పులకు ఎందుకు వెంటనే రద్దు చేయరాదో సంజాయిషీ ఇవ్వనందుకు నోటీసు ఇవ్వడానికి మంత్రివర్గం నిర్ణయించింది. వక్ఫ్‌బోర్డు అధ్యక్ష పదవికి శ్రీ రహమత్ అలీ రాజీనామా ఇచ్చారు. దాని బోర్డు వారు ఆమోదించడంలేదు. ఇష్టం వచ్చినట్టు ఆస్తులు అమ్మి వేస్తున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. వాటిని గురించి గూడా దర్యాప్తు చేస్తాము. మండలి నిర్వహణ తీరు ఏమీ బాగుండలేదు.

గ్రామీణ నీటిసరఫరా; మరుగుదొడ్లు

గ్రామీణ నీటిసరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటుకు రు. 1000 కోట్ల ప్రణాళికను మేము తయారు చేస్తున్నాము. మంచినీటి సరఫరాకు రు. 700 కోట్ల పథకం తయారైంది. 2, 3 రోజులలో మరుగుదొడ్ల పథకం కూడా తయారవుతుంది. మా అధికారులు ఇద్దరు ప్రాంతీయ ప్రపంచఆరోగ్య సంస్థ డైరెక్టర్ వద్దకు వెళ్ళి దీన్ని గూర్చి చర్చిస్తారు. ఈ పథకానికి తోడ్పడడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ బ్యాంకు, లండన్ హైకమీషన్ ముప్పగురువారు ఎందరో ఆసక్తి చూపిస్తున్నారు. మా పథకం సమగ్రంగా తయారయ్యాక భారత ప్రభుత్వం ద్వారా వారి సహాయాన్ని మేము పొందుతాము. ఇప్పుడు ప్రణాళికలో గ్రామీణ కనీస అవసరాలు తీర్చడానికి రు. 358 కోట్లు కేటాయించాము. అందులో గ్రామీణ మంచినీటి పథకాలకు రు. 130 కోట్లు ఏర్పాటు చేశాము.

విజ్ఞానశాస్త్రవేత్త నియామకం

రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సహాయపడడానికి ఒక పక్కరోజుల్లో ఒక విజ్ఞానశాస్త్రవేత్తను నియమిస్తాము. ఉదాహరణకు మామిడి రసం పరిశ్రమలో లోలు నుంచి ఎంతో పోషక పదార్థాలు తీయవచ్చు. తొంక నుండి నూనె తయారు చేయవచ్చు. మేము శ్రీ నాయుడమ్మ సలహా తీసుకొని ఈ నియామకం చేస్తాము. పంజాబులో ఈ పరిశ్రమకు కేవలం రు. 250 కోట్లతో ఒక పథకం అమలు అవుతోంది. మనం గూడా కొత్త పరిశ్రమలకు ఈ శాస్త్రవేత్తల సలహాను పొందగలిగి ఉండాలి.

విద్యార్థుల ఆందోళన

"రాజధానిలోను, వరంగల్‌లోను జరుగుతున్న విద్యార్థుల ఆందోళనను ఆయా ప్రభుత్వ శాఖలు గమనించి చర్య తీసుకొంటున్నాయి. గుంటూరు లా కళాశాల విద్యార్థుల సమస్యల గూర్చిన ఆందోళన నేను ఇంకా తెలుసుకోవలసి ఉంది.

రాష్ట్రంలో కర్లోలిత ప్రాంతాల గూర్చిన ప్రకటన అనవసరమని ఢిల్లీ నుంచి వచ్చిన వారు ఎవరైనా అభిప్రాయపడితే అది వారి స్వంత అభిప్రాయం కావచ్చు. ఇందులో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు.

గ్రామాధికార్ల ఏకీకృత వ్యవస్థ

"ఇకముందు తెలంగాణాలోని గ్రామాధికార్లకు ఆంధ్రప్రాంతం వారి పరలో జీతభత్యాలు ఇవ్వడానికి మంత్రివర్గం నిశ్చయించింది. తెలంగాణాలో ఇప్పుడు కరణానికి నెలకు ఇస్తున్న రు. 80లు రు. 108 లు అవుతుంది. మునసబుల జీతం రు. 75 నుంచి రు. 98కి పెరుగుతుంది. ఇందువల్ల తెలంగాణాలో లాభపడే వారి సంఖ్య 19,429. అయితే పోలీసు పటేలు, నూటిపటేలు అనే లేదా ఇకముందు ఉండదు. ఇందువల్ల సాలీనా రు. 17,84,000 లు ప్రభుత్వానికి అదనంగా ఖర్చు అవుతుంది.

చర్చలపై కులకర్ణి వైఖరి

బొంబాయి, నవంబరు 22:

కేంద్ర నౌకాయాన, రవాణాశాఖలమంత్రి శ్రీ చాంద్‌రాం శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన చర్చలకు హాజరయ్యే విషయమై తాను రేపు మధ్యాహ్నం నిర్ణయం తీసుకుంటానని డాక్ కార్మికుల నాయకుడు శ్రీ ఎస్. ఆర్. కులకర్ణి తెల్పారు.

నిర్ణయం తీసుకునే ముందు తన సహచరులతోను, సమ్మెలో పాల్గొంటున్న ఇతర యూనియన్ల తోను చర్చలు జరుపుతామని చెప్పారు.

అయితే సమ్మెలో పాల్గొనని ఇతర యూనియన్లతో కంపి సమిష్టిగా చర్చలలో పాల్గొనే అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు. "వారు విడిగా చర్చలు జరుపుకోవచ్చును." అని ఆయన తెల్పారు.

కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్, రైల్వేమంత్రి శ్రీ మధుదండావతే మంత్రివర్గం నుండి రాజీనామా చేసి డాక్ కార్మికుల సమ్మె, బోనసు, పారిశ్రామిక సంబంధాల బిల్లు వ్యవహారాలపై ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని నడిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చర్చలకు వీలుగా అఖిల భారత రేవు డాక్, కార్మికుల సమాఖ్య ప్రధాన రేవులన్నిటిలో సమ్మెను విరమింపచేయాలని ఐ. ఎన్. టి. యు. సి. నాయకత్వంలోని జాతీయ రేవుల, డాక్ కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. దారాసింగ్ అన్నారు.

వరద నిరోధక చర్యలు: బర్నాలా వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 22:

వరద నిరోధక చర్యలకు చేసే ఖర్చు గత 20 ఏండ్లలో చేసిన మొత్తం ఖర్చును మించిపోవచ్చునని వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మంత్రి శ్రీ బర్నాలా రాజ్యసభలో చెప్పారు.

నదుల దిగువ ప్రాంతంలో ఇంజనీరింగ్ పనులను, భూసార పరిరక్షణ పనులను, అడవుల అభివృద్ధిపరచే పనులను సంయోజితం చేయడం ద్వారా వరద నిరోధక చర్యలను ఉధృతం చేసే విషయమై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన చెప్పారు.

ఈ పనులను వరదలు వచ్చే నదులు, వాటి ఉపనదుల పరివాహక ప్రాంతాలలో సమన్వయపరచవలసి వుంటుంది.

వరదల నిరోధం రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయమని, గనుక, వరద నిరోధక చర్యల అమలులో రాష్ట్ర ప్రభుత్వాలు చురుకుగా ప్రమేయం పెట్టుకుంటే బట్టు, ప్రజలు కూడా పాల్గొనేటు చూడాలని శ్రీ బర్నాలా అన్నారు.

శ్రీ జగజీత్‌సింగ్ ఆనంద్ (సి పి ఐ) మరో 17 మంది తెచ్చిన సావధాన తీర్మానంపై ఒక ప్రకటన చేస్తూ, 1978 చాలా దురదృష్టకరమైన సంవత్సరమని, వరదల వల్ల చాలా రాష్ట్రాలు నష్టపోయాయని శ్రీ బర్నాలా అన్నారు. రాష్ట్రాలమండి అందిన ప్రాథమిక వివేదికల ప్రకారం 38 లక్షలకు పైగా ఇళ్లు లేదా గుడిసెలు వరదల్లో నాశనమయ్యాయని, 2400 మంది, 2 16 లక్షల పశువులు చనిపోవడం జరిగిందని, 92 లక్షల హెక్టార్లలోని పైర్లు దెబ్బ తిన్నాయని ఆయన చెప్పారు.

మంత్రి పదవికి ఫెర్నాండెజ్ రాజీనామా వార్త ఖండన

న్యూఢిల్లీ, నవంబరు 22:

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తమ పదవికి రాజీనామా యిచ్చారన్న వార్తను ఆయన సన్నిహిత వర్గాలవారు నేడు ఖండించారు.

స్థానిక హిందీ దినపత్రికలో ప్రచురించిన ఆ వార్త పూర్తిగా అబద్ధమని వారు అన్నారు.

శ్రీ ఫెర్నాండెజ్ ప్రతిష్టను దెబ్బతీసే దుష్టచింతతో కొందరు స్వార్థపరులు రాజీనామా వార్తను ప్రచారంలోకి తెచ్చారని వారన్నారు.

పారిశ్రామిక సంబంధాలబిల్లుకు ప్రజాభిప్రాయము వ్యతిరేకంగా వున్నదనుఆలిబ్బను ఉపసంహరించుకోవడమో లేదా సవరించడమో చేయాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నందున శ్రీ ఫెర్నాండెజ్ మంత్రి పదవికి రాజీనామా యిచ్చారని హిందీ దినపత్రిక ఆ వార్తను ప్రముఖంగా ప్రచురించింది.

పార్లమెంటు గత సమావేశంలో బిల్లును ప్రతిపాదించింది. శ్రీ ఫెర్నాండెజ్ గనుక యిది తమ ప్రతిష్టకు సంబంధించిన విషయంగా ఆయన భావించారని, చిక్మగళూరులో పార్టీ అభ్యర్థి వోడిపోయినప్పటి నుండి ఆయన చాలా దిగజారిపోయారని హిందీ పత్రిక ప్రచురించింది.

ఆ వార్త నిరాధారమైనట్టిదని పరిశ్రమల శాఖ ప్రతినిధి అధికారి చెప్పారు

ఈనెల 26న లోక్‌సభకు జరిగే ఉప ఎన్నికకు జనతాపార్టీ అభ్యర్థికి ప్రచారం చేసే నిమిత్తము శ్రీ ఫెర్నాండెజ్ నిన్న పట్నా మీదుగా సమస్తిపూర్‌కు బయలుదేరి వెళ్లారు. ఆయన 24వ తేదీ వరకు సమస్తిపూర్‌లో వుంటారు.

ఉప ఎన్నికలకు జనతా అభ్యర్థులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబరు 22:

జనతాపార్టీ ఎన్నికల సంఘం రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. ఎస్. సుబ్బరాజు అధ్యక్షతను బుధవారం హైదరాబాదు జనతా పార్టీ కార్యాలయంలో సమావేశమైంది. సికింద్రాబాదు, సిద్దిపేట పార్లమెంటరీ నియోజకవర్గాలకు అభ్యర్థిత్వానికి ధరఖాస్తు చేసిన వారి మధ్య సామరస్యాన్ని సాధించి, వీరిద్దరిని పేర్లు ఆగ్గించి కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయానికి నివేదికను సంపవలసిందిగా అధ్యక్షులకు అధికారం ఇచ్చారు. దాదాపు 22 మంది సభ్యులలో 12 మంది హాజరయారు. సికింద్రాబాదు నియోజకవర్గానికి శ్రీ ఎడవర్లి శివరామశాస్త్రి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీ నరేందర్, శ్రీ, సీతల్‌సింగ్‌లస్కారీ శ్రీ చైతన్య ప్రభృతులు అభ్యర్థిత్వానికి ధరఖాస్తులు చేశారు.

సిద్దిపేట నియోజకవర్గానికి శ్రీకోటు పుష్పయ్య, శ్రీ రాధాకృష్ణమూర్తి ధరఖాస్తు చేశారు.

జనతా పైఆర్.ఎస్.ఎస్. పెత్తనంవల్ల సంక్షోభం: ఇందిర ఆరోపణ

లక్నో, నవంబరు 22:

జనతాపార్టీ పై ఆర్. ఎస్. ఎస్. పెత్తనం ఎక్కువైపోయినందువల్ల దేశంలో రాజకీయ సంక్షోభం తీవ్రమైపోయిందని కాంగ్రెస్(ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

సమస్తిపూర్ వెడుతూ ఇక్కడ కాసేపు ఆగినప్పుడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ పరిస్థితి దృష్ట్యా కాంగ్రెస్ విధానాలు, కార్యక్రమాలతో సమ్మతం వున్న కాంగ్రెస్ వాదులంతా ఏకమై దేశానికి నిర్భయిన ముప్పును ఎదుర్కొనవలసి వున్నదని శ్రీమతి గాంధి అన్నారు.

శ్రీమతి గాంధి ఇక్కడికి వచ్చినప్పుడు ఘన స్వాగతం లభించింది. ఆసెంతోపాటు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొహినా కిద్వాయ్, కర్ణాటక మాజీ గవర్నర్ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ప్రభృతులు శ్రీమతి గాంధితోపాటు వచ్చారు.

సంవత్సరపుర తరువాత లోక్‌సభలో కుచుంబే ఎలా వుంటి అని ప్రస్తావిస్తూ 'అదేం కొత్తచిటుకాదు' అని ఆమె అన్నారు. అయితే ఇప్పుడు అక్కడ వున్న వాతావరణం పూర్వంలాగా లేదన్నారు.

సమైక్యతకు అర్చిన పిలుపు జనతా పార్టీలో చేరక కాంగ్రెస్ వారికి కూడా వర్తిస్తుందా అని ప్రస్తావించగా పార్టీ విధానాలు, కార్యక్రమాలతో సమ్మతించే వారం అరికొసమూ తలుపులు ఎప్పుడూ తెరచే వుంటాయని శ్రీమతి గాంధి అన్నారు.

అలీఘడ్ అల్లర్ల గురించి ప్రస్తావించగా ఇవి మతకలహాలుకావని, ఆర్. ఎస్. ఎస్.తో జనతా పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిర్మాణాత్మక విధానాలు అనుసరించడానికి బదులు బిహారులో కులాల మధ్య తగాదాలను పుష్టిస్తోందని ఆమె ఆరోపించారు.

పాట్నాలో కూడా శ్రీమతి గాంధికి ఘన స్వాగతం లభించింది.

దేశాన్ని దారిద్ర్యం పట్టి పీడిస్తోందని, దానిని నిర్మూలించడానికి అందరూ కులమతాల ప్రమేయం లేకుండా కలసికట్టుగా పని చేయాలని ఆమె అన్నారు.

విమానాశ్రయం వద్ద శ్రీమతి గాంధి పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. పట్నా విమానాశ్రయంలోఆమెకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ కేదార్ పాండే ప్రభృతులు స్వాగతం చెప్పారు.

అమ్మకపు పన్ను ఆర్డినెన్సు

హైదరాబాదు, నవంబరు 22:

ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (రెండవ సవరణ) ఆర్డినెన్సు, 1978 ను జారీ చేశారు. ఈ ఆర్డినెన్సు వెంటనే అమలులోకి వస్తున్నది.

ఇది 1957 లోని ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను చట్టాన్ని సవరిస్తున్నది.

దని ప్రకారం 1957 వ సంవత్సరపు చట్టంలోనికి—ఏసెక్షను క్రిందటర్నోవర్‌పై విధించే అదనపు పన్ను రేటు హెచ్చింపబడింది.

ఉస్మానియా కాలేజిలలో అవినీతి నిర్మూలనకు సాయి సంఘం ఏర్పాటు: విద్యార్థుల సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, నవంబరు 22:

లా, కామర్స్, ఆర్ట్స్, సైన్స్ కాలేజీలలో అవినీతికి సంబంధించిన వెక్కు విషయాలను విద్యార్థులు తెలిపారని, కానీ వీటిపై విశ్వ విద్యాలయం ఏలాంటి చర్యనూ

ట్రు యి నింగ్

అంబాసిడర్ కారు మరియు జీప్ డ్రైవింగ్ & మెకానిజం మరియు రేడియో& ట్రాన్సిస్టర్ మరియు మెకానిజం నేర్చి పంటనే లైసెన్సులు ఇవ్వబడును. వివరములకు 1 రూ. పంపుము.
A.P.T.T. College (Recognised)
Arendelpet, 6th line, Guntur-2

రేడియో మెకానిక్

రేడియో, ట్రాన్సిస్టర్ మెకానిజం తెలుగులో పోస్టల్ ట్యూషన్. వివరములకు 1 రూ. పంపుము. Vimal Radio & T.V. Institute, Vidyadharapuram, Vijayawada—1.

వైద్య విద్య

తెలుగులో పోస్టు ద్వారా హోమియో వైద్యం నేర్పండి. ఉచిత వివరములకు:— H. H. ఇన్‌స్టిట్యూట్, నల్లకుంట, హైదరాబాద్—44. ఫోన్: 63618.

వాయిదాలపై ట్రాన్సిస్టర్లు



నెలకు రు. 10 స్వల్ప వాయిదాపై ఎక్స్‌ప్రెస్ 4 బ్యాండ్ ఆల్‌వేవ్ ట్రాన్సిస్టర్ పొందండి. వెల రు. 230. గ్రామం లేక పట్టణంలోగల మీకు రెండేండ్ల గ్యారంటీతో పంపబడును. ప్రతి సెట్‌తో లైసెన్సు ఉచితము. నేడె మీ ఆర్డరు పంపండి.
MULTI TRADERS (AP)
9/1885, Kailash Nagar,
Delhi—110031.

A.P. DAIRY DEVELOPMENT CORPORATION LTD.
(A State Government Undertaking)
మిల్కు ప్రొడక్ట్సు ఫ్యాక్టరీ, విజయవాడ.

టెండరు నోటీసు

నెం. 17904/ఎ8/జి.యం./78 తేదీ: 12—11—78

విజయవాడలోని పాలపాడి కర్మాగారమువద్ద విజయా డ్రైపాలపాడి డబ్బాలకు (1 కేజి మరియు ½ కేజి) 1—1—79 నుండి 21—12—79 వరకు గ్యాసు ప్యాకింగు మరియు సోల్డరింగ్ మొదలగునవి చేయుటకు ఈ దిగువ సంతకముదారునిచే సీలు వేయబడిన టెండరు కోరబడుచున్నవి.

టెండరు షెడ్యూలు కావలసినవారు జనరల్ మేనేజర్, మిల్కు ప్రొడక్ట్సు ఫ్యాక్టరీ, విజయవాడ వారి కార్యాలయములో రు. 10.45 చెల్లించి 6—12—78 వ తారీఖు లోపుగా ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును. సీలు చేయబడిన టెండరు 6.12.78వ తేది మధ్యాహ్నం గం. 3—00 ల వరకు తీసికొనండి. అదేరోజు గం. 4.00 లకు హాజరైన టెండరరు లేక వారి అధికారయుత ప్రతినిధుల సమక్షములో తెరువబడును. ప్రతి టెండరుతో పాటు రు. 1,000 డిమాండ్ డ్రాఫ్టు జనరల్ మేనేజర్, మిల్కు ప్రొడక్ట్సు ఫ్యాక్టరీ, విజయవాడ వారి పేరన తీసికొని జత చేయవలెను.

ఏ కారణములు తెలుపకయే టెండరు రద్దు చేయుటకు, పరిశీలనలో ప్రకటించకనే తేదీలను పొడిగించుటకు జనరల్ మేనేజరు అధికారము కలిగియున్నారు. టెండరు ఫారములు ఖరీదు వాపసు ఇవ్వబడదు.

(సం) టి. పూర్ణచంద్రరావు.
జనరల్ మేనేజర్.

తాడిపత్రి మునిసిపాలిటీ ప్రకటన

తాడిపత్రి పురపాలక సంఘము ఎన్నికల కొరకు వోటరు జాబితా తయారు చేయబడుచున్నది. 1978 జనవరి 1 వ తేదీనాటికి వయస్సు 18 సంవత్సరములు పూర్తికాబడిన వారు యీ జాబితాలో పేరు నమోదు చేసుకోడానికి అర్హులు.

1978 నవంబరు 11 వ తేది నుండి 30వ తేది లోపల ఎన్యూమరేటరు ఇంటింటికి వచ్చెదరు. ఈ కాలములో మీ పేరు నమోదు చేయించుకొనండి.

పి. మద్రబణ్యం,
ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు,
తాడిపత్రి మునిసిపాలిటి.
16—11—78. తాడిపత్రి.

APPSC

అప్పర్ డివిజన్ స్టెనో గ్రాఫర్ల పుద్యోగాలకి రిక్రూట్‌మెంటు

అప్పర్ డివిజన్ స్టెనోగ్రాఫర్ల ఉద్యోగాల రిక్రూట్‌మెంటుకోసం 1978 సెప్టెంబర్ 10 మరియు 11 తేదీలలో వ్రాతపరీక్షలకు హాజరైన ఈ క్రింది జాబితాలో యివ్వబడిన రిజిస్టర్డు నెంబరు గల అభ్యర్థులు 9—12—1978 మరియు 10—12—78 న జరిగే డిక్టేషన్ టెస్టుకు అనుమతింపబడుటకు తాత్కాలికంగా ఎన్నిక కాబడినారు. డిక్టేషను టెస్టును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసుకమిషన్ కార్యాలయములో నిర్వహించెదరు. టెస్టు జరిగే సమయము మొదలైన వివరాలు, అభ్యర్థులకు వ్యక్తిగతంగా విడివిడిగా పంపబడినవి. ఈ క్రింది జాబితాలో తమ నెంబరు లేని అభ్యర్థులను డిక్టేషన్ టెస్టుకు పిలువలేదు. ఈ విషయంలో వుత్తరప్రత్యుత్తరములు అనుమతించబడవు.

రిజిస్టర్డు నెంబరు :— 6 7 8 11 12 13 14 16 19 20 21 22 24 27 28 32 34 36 39 40 42 43 47 48 60 65 66 68 70 74 75 76 85 86 89 91 95 96 99 102 103 104 107 108 110 111 112 117 118 119 122 123 124 125 126 127 129 131 133 134 135 136 138 139 140 141 143 144 145 146 147 148 149 150 151 152 153 154 158 159 160 162 163 164 166 167 168 169 141 142 174 175 176 178 179 180 181 185 188 189 191 195 196 మరియు, 200.

ప్రభుత్వఉద్యోగులకుబహిరంగ సభల్లో పాల్గొనే స్వేచ్ఛ

— ఢిల్లీ హైకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, నవంబరు 21 : ఒక బహిరంగ సభకు శాంతియుతంగా హాజరు కావటం రాజకీయ ఉద్యమానికి తోడ్పడటంగానీ రాజకీయ పార్టీతో సంబంధం కలిగివున్నట్లు కానీ కాజాలదని, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ రాజిందర్ సచార్ ఒక తీర్పులో పేర్కొన్నారు.

"1967 లో ఢిల్లీ పోలీసువారి ఆందోళన" పరిణామంగా జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొనినందుకు, భూపాల్‌సింగ్ అనే వ్యక్తిని ఢిల్లీ పాయుధ పోలీసు కమాండెంటు అర్తర్ రవ్ చేస్తూ చేసిన ఉత్తర్వులను న్యాయమూర్తి కొట్టివేస్తూ, భూపాల్‌సింగ్ ఆ బహిరంగసభలో హాజరు కావటం అనేది, ఒక రాజకీయ ఉద్యమ సహాయంగా పాల్గొనటంగా పరిగణించరాదని పేర్కొన్నారు.

ఒక రాజకీయ పార్టీ—సంయుక్త సోషలిస్టుపార్టీ— ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొనటంవలన, పంజాబ్ పోలీస్ నిబంధనలూ, సివిల్ సర్వీసు నిబంధనలూ ఉల్లంఘింపబడినట్లు చెబుతూ అధికారులు తెల్పిన హేతువులకు న్యాయమూర్తి శ్రీసచార్ సమ్మతించలేదు.

ఆ సభ బహిరంగసభ. దీనిలో పాల్గొనేవారు ఏర్పరయినా హాజరు కావచ్చు. సభకు హాజరు కావటానికి ప్రత్యేకమైన ప్రవేశపు పాసులు ఏవీ నిర్దిష్టంగా ఏర్పాటు చేయబడలేవు అని న్యాయమూర్తి కిందటివారం ప్రకటించి తమ తీర్పులో పేర్కొన్నారు.

ప్రజాస్వామిక సంప్రదాయాలూ, పాసులూ పోలీసు ఇవ్వబడిన దేశంలో ఒక పట్టణపు మైదాన సంస్థ శాంతియుతంగా ఏర్పాటు చేసిన సభకు హాజరు కావటం అనేది నిషేధ కాజాలదు, అని న్యాయమూర్తి శ్రీ సచార్ పేర్కొన్నారు.

స్వేచ్ఛా భారత్‌లో వెట్టివాకిరీ బానిసలకు తావులేదు, యజమాని స్థానంలో ప్రభుత్వం వున్నప్పటికీ పనిచేసేవారు బానిసలు కాజాలరు.

మద్రాస్ మార్కెట్

మద్రాసు, నవంబరు 21:

	రూ—పై
వేరుశనగపప్పు 80 కిలో	235—00
వేరుసెనగమానె రెడి క్వింటం	645-00
అమ్మకంపప్పుతోపాటు వేరుసెనగ మానె చిల్లరధర కిలో	7—00
పప్పుతో 16.5కి డబ్బా	
అమ్మకంపప్పుతోసహా కొబ్బరిమానె 16.6కి.డబ్బా	152—00
ఆముదం క్వింటం. మద్రాసు గోడవున్న పద్ద	550—560
ఆముదం 10.5కి.డబ్బాతో	84—00
అగ్‌మార్క్	250—00
చిల్లరధర డబ్బా	16—00
నువ్వులమానె	124—130
చిల్లరధర	8—25
వేరుసెనగచెక్క 2 కి బస్తా	85—86
పంచదార	217—222
బార్‌సిల్వర్	1580—00
రిటైల్	15-90
లోకల్ సిల్వర్	1530—00
బంగారం	861—00
22క్యారట్ బంగారం	80-25

వెండి, బంగారం ధరలు

బొంబాయి మార్కెట్టు:—	
వెండిధర	1533-00
బంగారం ధర	826—00
కలకత్తా మార్కెట్టు:—	
వెండిధర	1515—00

కోడిగుడ్ల ధరలు

మద్రాసు డజను	5-40
బొంబాయి:—	
టోకుధర 100 గ్రుడ్లు	35 -00
హైదరాబాద్: -	
టోకుధర 100 గ్రుడ్లు	32 -00
చిల్లరధర ఒక్కగ్రుడ్డు —	0 -33
ఉత్పత్తిదారువిలేటు: —	
100 గ్రుడ్లు —	30—50

ఏజంట్లు కావలెను

ఈ క్రింది పూర్తిలో ఆంధ్రపత్రిక, ఆంధ్రపత్రిక వారపత్రిక, వారతులను వారి స్వంత బాధ్యతపై నిలకించుకొనుటకు ధరావత కట్టగల న్యూస్ ఏజంట్లు కావలెను

వూరు	జిల్లా
బూగ్గంపాడ్	ఖమ్మం
గార్లదిన్నె	అనంతపురం
పలిగొండ	నల్గొండ
చిన్నచింతకుంట	మహబూబునగరం

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 22:

జనతా ప్రభుత్వాలు, జనతాతో కలిసిన మిశ్రమ ప్రభుత్వాలు గల రాష్ట్రాల ముఖ్యమంత్రులు శుక్రవారం నాడు ఇక్కడ సమావేశం కాబోతున్నారు. జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ దాన్ని ఏర్పాటు చేశారు.

వ్యవసాయ దారులు, ముఖ్యంగా చెరకు, పత్తి పండించే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కారాన్ని కనుగొనేందుకు ఈ సమావేశంలో ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల పరిష్కారానికి పార్టీ స్థాయిలో ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటుపడం ఇదే మొదటిసారి కావచ్చు.

ధీరేంద్ర మజుందార్ కాలధర్మం

వారణాసి, నవంబరు 21:

శ్రీ ధీరేంద్ర మజుందార్ మెదడు నాళాలు చిట్టి మంగళవారం ఇక్కడ మరణించారు. తుదిసమయానికి వయసు 79 సంవత్సరాలు.

పుస్తకములు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసుకమిషన్ గ్రూపు 1 V 1979 పరీక్షలకు జనరల్ నాలెడ్జి న్యూమోడల్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలు జవాబులు. 4 మోడల్ టెస్టు పేపర్లు. 3, న్యూమోడల్ ఇంగ్లీషు రు. 4 క్విస్టిక్ బుక్‌డిపో, రాజమండ్రి 1.

ఏజంట్లు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు బుక్‌చేసి పంపించుటకు, ఏజంట్లు కావలెను. కమీషన్ 40%.
N. S. SUBRAMANIAN
38, South usman Road, T. Nagar
Madras-600017

ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌నందు ఎయిర్‌మెన్‌గా నియామకం

"ప్రోత్సాహకరమైన భవిష్యత్తుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌నందు ఎయిర్‌మెన్‌గా చేరండి"

ఈ క్రింది షెడ్యూలునందు తెలుపబడిన విధంగా మ్యూజిషియన్ (గ్రూప్ IV) నందు ఎయిర్ మెన్‌గా తగిన పురుష అభ్యర్థుల నియామకంనకు కార్యక్రమం.

తేదీ	రోజు	సమయం	ఎన్నిక చేయు స్థలము.
30 నవంబరు 1978	గురువారం	ఉ. 7.30	ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ బేగంపేట (బోయిన్‌పల్లి దగ్గర) హైదరాబాద్—500019.

అర్హత :— (ఎ) ఆంధ్రప్రదేశ్‌నకు చెందిన వారైయుండాలి, (బి) 20 ఫిబ్రవరి 1979 నాటికి 17½ ఏండ్లు మరియు 35 యేండ్ల మధ్య వుండాలి. (సి) విద్యార్హతలు: 8వ స్టాండర్డు లేదా దీనికి పైన, ఇంగ్లీషుభాషను చదువగలిగి, వ్రాయగలిగియు, చిన్న లెక్కలు చేయగలిగి వుండాలి. (డి) సంగీతవాయిద్యాల మీద ఆసక్తి వుండి, బ్యాండు వాయిద్యాలలో ఏదైన ఒకటి, రెండు వాయిద్యాలను వాయించగలవారై. (సి) కనీస శారీరక ప్రమాణం : (1) ఎత్తు కనీసం 163 సె. మీ. (2) బరువు కనీసం 105 పౌండ్లు (3) చాతి కనీసం 81.20 సె. మీ. (32") చాతి 5.08 సె. మీ. ను (22") తప్ప పెంచగలిగి వుండాలి. (4) చూపు, వినికిడి, మరియు సామాన్య ఆరోగ్యం బాగా వుండి, ఏ వ్యాధి లేకుండా వుండాలి. (ఎఫ్) సర్వీసు యొక్క నియమ నిబంధనలు 15 యేండు రెగ్యులర్ సర్వీసునందుంచబడి, తరువాత 6 యేండ్ల రిజర్వు సర్వీసునందు వుంచబడి, 55 యేండ వరకు పొడిగింప బడును. (జి) జీతము మరియు అలవెన్సులు : అలవెన్సులతో చేరి మొత్తం రాబడులు యీవిధంగా వుండును. (1) శిక్షణ కాలంలో రు. 305 — (సుమారుగా) (2) శిక్షణ పూర్తి యైన పిదప రు. 320 (సుమారుగా) మరియు అటుపైన మాస్టర్ వారెంట్ ఆఫీసర్ వరకు ప్రమోషన్ ఇవ్వబడి నెలకు రు. 875 (సుమారు) పొందవచ్చును. గమనిక : పై జీతం కాకుండా అనువర్తించు విధంగా సిటీ కంపెన్సేటరీ అలవెన్సుకూడా యివ్వబడును. ఇవి కాకుండా వుచితంగా భోజనం, నివాసం, ప్రారంభంలో దుస్తులు వగైరా, వైద్య మరియు క్రీడా సౌకర్యాములతోపాటుగా సంక్షేమ సౌకర్యలు కూడా అన్ని వర్గాల అభ్యర్థులకు శిక్షణ యందు మరియు శిక్షణముగిసిన పిదప కూడా యివ్వబడును. (పే) శేలవు వసతులు:— సర్వీసు అవసరమునకు లోబడి 60 రోజులు వార్షిక సెలవు 30 రోజుల కేజువల్ శేలవు యివ్వబడి వుచితంగా రైలు ప్రయాణం సౌకర్యం/సెలవు ప్రయాణ సహాయింపులు అతనికి, కుటుంబమునకు, మరియు అతనిపై ఆధారపడిన వారికి యివ్వబడును.

అతి ముఖ్యము:— అభ్యర్థులు మొట్టమొదటి రోజుననే ఈ క్రింది డాక్యుమెంటు తీసుకొని రావలెను)

(ఎ) ఎడ్యుకేషనల్ అర్హతలయొక్క ఒరిజినల్ సర్టిఫికేట్లు, మార్కుల షీటు మెమొరాండం ఆఫ్ మార్క్స్ లేదా ట్రాన్సుఫర్ సర్టిఫికేటు లేదా ట్రాన్సఫర్ సర్టిఫికేటుయొక్క ఫోటోకాపీలు. (బి) రాష్ట్ర కేంద్ర ప్రభుత్వములకు చెందిన గజిటెడ్ ఆఫీసర్/అతడు చదివిన స్కూలు/కాలేజి ప్రిన్సిపాలులచే జారిచేయబడిన కేరక్టర్ సర్టిఫికేటు. ఇది చివరి ఆరు నెలలకాలంలో యివ్వబడివుండాలి. సి. టి. సి. అంగీకరించబడదు. (సి) వెనుకభాగమున గజిటెడ్ ఆఫీసరచే సంతకము చేయబడిన పాస్‌పోర్టు సైజు ఫోటోగ్రఫు అంటించవలెను. (డి) ఎస్. సి. సి. బాలుర స్కౌటు వంటి ఇతర అర్హత సర్టిఫికేటు క్రీడలు మరియు స్పోర్ట్సు లేదా యితర విద్యావ్యాసంగాల సర్టిఫికేటు.

ఎన్నిక :— సెలక్షన్ సెంటర్ వద్ద పరిగా జరుపబడువరీక్షల మూలంగానూ మరియు ఆపిదప మూడురోజులు లేక అంతకుపైబడి జరుపడు మెడికల్ పరీక్షలలో పొందిన ప్రాధాన్యతను బట్టి ఎన్నిక చేయబడును. అభ్యర్థులు పరీక్షలు వ్రాయుటానికి బాల్ పెన్ / బాల్ పాయింట్ పెన్ / మరియు పెన్సిల్ తీసికొని రావలెను. అభ్యర్థులు (వీలైతే) వారి స్వంత వాయిద్య పరికరములు తీసికొని రాగోరుచున్నారు.

davp 682 (263)/78

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెలిఫోను : 1085. రహదారులు మరియు భవనముల శాఖ తంతి : "సూపర్‌వేస్"

చిట్ టెండరు నోటీసు నెం. 18/78—79 తేది 17—11—78

సీలువేసిన టెండర్లు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై, రహదారులు మరియు భవనములశాఖ నెల్లూరు సర్కిలు, నెల్లూరు సూపరింటెండింగు యింజనీరు వారిచే, ఈ క్రింది ఉదహరించినపనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టర్డుఅయిన కంట్రాక్టర్లనుండి తేది 29—12—78 మధ్యాహ్నము 3 గంటలవరకు నెల్లూరులో వారికార్యాలయమువద్ద తీసికొనబడును. టెండర్లు అదేరోజున మధ్యాహ్నము 3—30 గంటలకు సూపరింటెండింగు యింజనీరువారిచే గాని, వారి అధికారము పొందినవారిచేగాని తెరువబడును. అలస్యముగా చేరిన టెండర్లు పరిగణింపబడవు.

క్రమ నెం.	పనియొక్క పేరు	ప్రథమధరావతుసొమ్ము: వలానాలేక బ్యాంకుడ్రాఫ్టు టెండరుతో	ప్రథమధరావతుసొమ్ము: బ్యాంకుగ్యారంటీ అగ్రిమెంటు సమయమున	పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ యింజనీరు	టెండరు షెడ్యూలు అమ్మకపు వన్నతోసహా ఖరీదు	పని పూర్తి చేయు కాలము	టెండరు తెట్టుటకు అర్హతకలిగిన కంట్రాక్టర్లు తరగతి
1.	2.	3.	4.	5.	6.	7.	8.
1.	మదరాసు — కలకత్తా రోడ్డు కి. మీ. 104.00 నుండి 120.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	రు. 15,000	రు. 10,000	నేషనల్ హైవేస్ గూడూరు	రు. పై. 104.50	12 నెలలు	I మరియు II
2.	ఒంగోలు — వంద్యాల రోడ్డు కి. మీ. 46.40 నుండి 54.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	4,200	2,800	మార్కాపురం	104.50	12 నెలలు	I నుండి III
3.	నెల్లూరు — బళ్ళారి — బొంబాయి రోడ్డు కి.మీ. 60.00 నుండి 66.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	3,000	2,000	నెల్లూరు	104.50	12 నెలలు	I నుండి III మరియు IV (కొత్త)

1. టెండరుషెడ్యూలు కోరువారు షెడ్యూలుకొరకు సూపరింటెండింగు యింజనీరు రహదారులు మరియు భవనములశాఖ, నెల్లూరు సర్కిలు వారికి తేది. 14—12—78 సాయంత్రము 5 గంటలకులోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులలో షెడ్యూలుఖరీదు ఆరవకాలములో సూచించిన విధముగా ఆవనికిసంబంధించిన ఎగ్జిక్యూటివ్ యింజనీరు రహదారులుమరియుభవనముల శాఖవారి ఖాతాకి "882 పి.డబ్ల్యు. అదర్ రెమిటెన్సెస్" పద్దునకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు ట్రెజరీలో జమచేసిన చలానా జతచేసిపంపవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులయందును వాపసుయివ్వబడదు.

2. టెండరుషెడ్యూలు కోరువారు తాము సివిలపనులకు సరియగు క్లాసులో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రజాపనులశాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా వారి ధరకాస్తుకు జతపర్చవలయును. లేనిచో వారి ధరకాస్తులు స్వీకరింపబడవు.

3. పైన ఉదహరించిన ప్రకారము ప్రథమ ధరావత్తుసొమ్ము సదరు ఎగ్జిక్యూటివ్‌యింజనీరు రహదారులు మరియు భవనములశాఖ వారిఖాతాకి "843 సివిలుడిపాజిట్స్—1 రెమిట్యాడిపాజిట్స్" కు చెల్లించిన చలానాగాని, డిమాండు డ్రాఫ్టుగాని సదరు టెండరులో జతపరచవలెను. అట్లు ప్రథమధరావత్తు సొమ్ము చెల్లించి జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు. ప్రథమధరావత్తుసొమ్ము రు. 10,000 మించినమొత్తమునకు చలానాబదులు బ్యాంకుగ్యారంటీయిచ్చుటకు అనుమతింపబడినది. అట్లు బ్యాంకుగ్యారంటీ యిచ్చునదుపాయములేనివారు ఆమొత్తమునకు గూడా చలానాగాని, డిమాండు డ్రాఫ్టుగాని కట్టి జతపర్చవలెను.

4. టెండరుషెడ్యూళ్లు తేది : 21—12—78 నుండి 23—12—78 వరకు పైన ఉదహరించినపనులకు సూపరింటెండింగు యింజనీరువారి కార్యాలయమునుండి ఆఫీసు పనిచేయు కాలములో పొందవలెను. పోస్టుద్వారా టెండరు షెడ్యూళ్లు పంపబడవు.

5. ఏ కారణములచేతనైనవూ టెండర్లు స్వీకరించు తేదీన కార్యాలయము మూయబడిన యెడల టెండర్లు మరుసటి పనిచేయు రోజున మధ్యాహ్నము 3 గంటలవరకు స్వీకరింపబడును.

6. సూపరింటెండింగు యింజనీరు వారు, ఏ టెండరునైనవూ లేదా మొత్తము టెండర్లనైనవూ ఏకారణము తెలుపకయే తిరస్కరించుటకుగాని, రద్దుపరచుటకుగాని అధికారము కలియున్నారు.

సూపరింటెండింగ్ యింజనీరు,
రహదారులు మరియు భవనముల శాఖ,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

రేపు విడుదల! ఉదయం ఆటతో... ఈ దిగువ కేంద్రములలో...

విజయవాడ	....	శ్రీ లక్ష్మి టాకీస్
గుంటూరు	....	శ్రీ లక్ష్మి పిక్చర్ పాలెస్
విశాఖపట్నం	....	రాజేశ్వరి కళామందిర్
కాకినాడ	....	విజయా టాకీస్
నెల్లూరు	....	రాధ థియేటర్
రాజమండ్రి	....	అప్సర థియేటర్
ఏలూరు	....	అంబికా డీలక్స్ థియేటర్
భీమవరం	....	శ్రీ వెంకట్రామా టాకీస్
చీరాల	....	అలంకార్ థియేటర్
గుడివాడ	....	శరత్ టాకీస్
ఒంగోలు	....	శ్రీనివాస డీలక్స్ థియేటర్
హైదరాబాద్	....	సంగం (ఏ.సి)
అమీర్‌పేట	....	శీష్ మహల్
చిలకలగూడ	....	శ్రీ దేవి
సికింద్రాబాద్	....	రాజేశ్వరి
వరంగల్	....	కాకతీయ (35 ఎం.ఎం.)
ఖమ్మం	....	సుందర్ టాకీస్
నల్గొండ	....	వెంకటేశ్వర పిక్చర్ పాలెస్
మహబూబ్‌నగర్	....	నటరాజ్ థియేటర్

25-11-78 నుండి

మచిలీపట్టణం	....	రామకృష్ణ థియేటర్

సాహిత్య మాసపత్రిక భారతి చదవండి

ఆత్మకూరు గ్రామ పంచాయితీ

టెండరు నోటిఫికేషన్

కరట్లపు జిల్లా ఆత్మకూరు గ్రామపంచాయితి పరిధిలో యీక్రింద కనపరచిన పనులు చేయుటకుగాను పిల్చిన టెండరు, ఎస్టిమేటు విలువపై 5% టెండరు ధరావత్తు చెల్లించి 28—11—1978వ తేది 8 గంటల లోపల పంచాయితి రిజిష్టరు కంట్రాక్టరుల నుండి అందులోగల కోరబడుచున్నవి. తదితర విషయములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనుల వివరము	ఎస్టిమేటు విలువ
1.	తోటగేరి వీధిలో స్త్రీల మరుగుదొడ్డి కట్టుట.	రు. 10000
2.	గొల్లరామన్న యింటి నుంచి మారం రామచంద్రయ్య ఇంటి వరకు సిమెంటు కాలువ కట్టుట.	3500
3.	మారం పెండురంగస్వామి ఇంటి మెడక నుంచి కలికి లక్ష్మయ్య యింటి వరకు సిమెంటు కాలువ కట్టుట.	2400
4.	ఎరుకలిపేటలోని బావికి ప్లాటు ఫారము కట్టుట మరియు రిపేరు చేయుట.	2500

ఆత్మకూరు,
తేది: 20.11.1978.

(సం) శివయ్య చౌదరి
కార్యనిర్వహణాధికారి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

హైదరాబాద్ / విజయవాడ / కడప వద్ద స్క్రాప్ మెటీరియల్స్ మరియు విజయవాడవద్ద స్క్రాప్ వెహికిల్స్‌ల

టెండర్-కం-వేలం అమ్మకం

టెండర్-కం-వేలం క్రింద గల అయిటములు:

అల్యూమినియం కొత్త కటింగులు/అల్యూమినియం పాత కటింగులు/ఖాళీ ఆయిల్ బారెల్సు/ట్యూబులు/స్టేన్స్ ఫ్లయివీల్ హౌసింగ్స్/గేర్సు అండ్ స్టార్టర్ రింగ్స్/ఎలక్ట్రిక్ వైర్/ఆర్. ఎం.వి. పార్టులు/బేరింగులు స్క్రాపు/ఎస్. ఐ. పి. స్పేర్సు/ఎలక్ట్రికల్ స్క్రాప్/స్టార్టర్స్/జెనరేటర్/20/25 లీటర్ల ఖాళీ డ్రమ్ములు/సిలిండర్ లైనర్సు/అల్యూమినియం ఎల్లాయ్ స్క్రాప్/పనియన్‌షాఫ్ట్ స్క్రాప్/పిలియన్ తోగల క్రవున్‌వీల్/ఆర్మేచర్/పోరబ్బర్/900+20 సైలాన్ టైర్లు/తక్కువ సైజులో గల టైర్లు తలుపులు మరియు ఫుట్‌బోర్డులు,/పాబ్బులు (ముందు మరియు వెనుకవి) రేడియేటర్లు (ఎం ఎస్&కాపర్) స్క్రాప్ వగైరా ఫీల్‌వుడ్ స్క్రాప్ వగైరా.

వేలం క్రింద గల అయిటములు:

సీట్ ఫ్రేములు/సీట్ అబ్సార్బర్స్/నోసెస్ మరియు వుల్లీలు/క్రాంక్ షాఫ్టు బేరింగ్ బ్యాక్ ప్లేటులు/స్టబ్‌విక్స్/జాకీలు మరియు వైసులు/వాషింగ్ ప్లాంటులు/ప్యూయల్ ఆయిల్ పైపులు/గుడ్డియన్ పిన్స్/ప్రాపెల్లర్ షాఫ్టులు/క్లచ్ హౌసింగులు/క్లచ్ డిటెన్ పిన్స్ స్క్రాప్/ఎం. ఎస్. టర్నింగులు/గ్రీజ అండ్ కట్ బారెల్స్/ఇనుము తుక్కులో గల బ్రాస్/మీటర్లు మరియు గేజెస్ స్క్రాప్/బ్రేస్ కేసులు/చిన్న ఫిట్టింగ్సు/జనపనార సంచులు/ఖాళీ బాటిల్స్/వాచీలు/ట్రాలీ వీల్స్/బిస్కెట్టు డబ్బాలు / గ్లాసులు తుక్కు/కార్డ్‌బోర్డు/ప్లాస్టిక్/రెక్సిన్ వగైరా. ...

యీ వేలంలో వున్నవి వున్న చోటనే వున్న విధంగా" అనే షరతిపై జైన్ చైర్మన్ & జనరల్ మేనేజర్ వి. పి. ఎస్. ఆర్. టి. సి. వారి ఉత్తరువుల మేరకు తేది 8/9 డిశంబరు 1978 న హైదరాబాదు నందు, 12/13 డిశంబరు 1978 నాడు విజయవాడ నందును తేది 15/16 డిశంబరు 1978 నాడు కడప నందును జరుపబడును.

అమ్మకం గురించిన టెండరు ఫారముల కొరకై తిరుగు జమరాని రు. 10—45 (పది రూపాయల నలుబదిపైసలు మాత్రం) లాభముగా లేవారు 13(పదమూడురూపాయలు మాత్రం) మనియార్డరు ద్వారా గాని చెల్లించి, స్టోర్స్ ఆఫీసర్ (డిస్పోజల్స్) హైదరాబాదు, విజయవాడ మరియు కడప వారి నుండి పొందవచ్చును.

ధరావత్తు క్రింద లాటు యొక్క విలువ నందు 20%ను ఆ ప్రాంతమునకు చెందిన డిప్యూటీ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ వి. పి. ఎస్. ఆర్. టి. సి., హైదరాబాద్/విజయవాడ/కడప వారిపేర్న చెల్లించి, టెండర్లతో పాటుగా పంపవలెను. దీనిపై లాటు యొక్క పూర్తి వివరములు స్పష్టముగా వ్రాయవలెను. ధరావత్తుమ డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లింపవలెను. చెక్కులు అంగీకరింపబడవు. తగినంత ధరావత్తు లేకుండా అందుకొనబడిన అర్హర్థ తిరస్కరింపబడగలవు. డిమాండ్ డ్రాఫ్టులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పైన మాత్రమే తీసికొనవలెను.

సీలువేసిన టెండర్లు స్టోర్స్ ఆఫీసర్ (డిస్పోజల్స్) ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. హైదరాబాద్/విజయవాడ/కడప వారి చిరునామాకు వ్రాసి పంపవలెను. ఇవి వేలం జరుగు రోజున వేలం ప్రారంభింపక పూర్వం ఒకగంట ముందుగా చేరవలెను. టెండరు ఫారముల అమ్మకం హైదరాబాదులో 1—12—78/విజయవాడ నందు 6.12.78/కడపనందు 7.12.78.

(సం) చీఫ్ కంట్రోలరు ఆఫ్ స్టోర్స్.

భారత ప్రభుత్వము

ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, సూర్యలంక

ఈ క్రింద తెలిపిన సప్లయిలు చేయుటకు ఇన్‌కంటాక్సు చెల్లింపుదార్లు అయివుండి, అనుమతించిన కాంట్రాక్టర్లనుండి ఐ.ఏ.ఎస్ షెడ్యూలు ఫారములందు సీలువేసిన టెండర్లు, కమాండింగ్ ఆఫీసర్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్, సూర్యాలంక, పి. ఒ. బాపట్ల, గుంటూరు జిల్లా (ఏ. పి.) వారిచే కోరబడుచున్నవి. అనుమతి పొందని కాంట్రాక్టర్లు కాని టెండరు దార్లు బ్యాంకు రిఫెరెన్సులు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు మరియు (1) సామగ్రి, కెమికల్స్, స్మాల్ టూల్స్, జనరల్ హార్డ్‌వేర్ మరియు ఎలక్ట్రికల్ గూడ్సు యొక్క క్లీనింగ్ మరియు పేకింగ్ చ

నల్లగొండ జిల్లాలో 5 మార్కెటు యార్డులు

కోడాడ, నవంబరు 22

నల్లగొండ జిల్లాలో ఆడవిదేవులపల్లి, మల్లేపల్లి, కట్టంగూరు, రఘుపేట, బీబీనగరు మార్కెటు యార్డులు నెలకొల్పగా కోడాడ మార్కెటు యార్డులో సమ్మకం కొనుగోళ్ళను ప్రారంభిస్తూ ప్రాంతీయమార్కెటింగు డిప్యూటీ శ్రీ యం. శేషగిరిరావు తెలిపారు. యార్డుల అభివృద్ధి నిమిత్తమై స్థానికులోనున్న కేంద్రమార్కెటు మార్కెటు కమిటీలకు సంగటు జరుగుచున్నదని తెలంగాణా 83 మార్కెటు కమిటీల పని చేస్తున్నయని ఆయన తెలిపారు.

మార్కెటు కమిటీ ఆధ్వర్యాన 13 విలువైన పనులను చేపట్టినట్లుగా మార్కెటు కమిటీ చైర్మెన్ శ్రీ ముండ్రా గేశ్వరరావు తెలిపారు.

హోజారనగరం మార్కెటు యార్డులో తవ్వకం చేపట్టుటకు బదులుగా ఉన్న రక్షిత నుంచినీటి సరఫరా పథకం ద్వారా నీటి సదుపాయం ఏర్పాటు చేసిన

ఎన్. జి. ఓ. లకు తాత్కాలిక సహాయంగా 30 శాతం వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 22: ఉద్యోగులకు వారి జీతాలలో 30 శాతం మొత్తాన్ని తాత్కాలిక సహాయంగా సిఫార్సు చేయవలసినదిగా వేతన సవరణ సంఘానికి ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓల సంఘం విజ్ఞప్తి చేసింది. తమ నివేదికను త్వరగా ఖరారుచేయవలసినదిగా వేతన సవరణ కమీషనర్‌ను ఈ సంఘం కోరింది. తమ నివేదికను కమీషనర్ త్వరగా ఇచ్చినప్పటికీ, గతం మాదిరిగా సమంజసంగా వుండునని రైతులు భావిస్తున్నారు. రైతులకు సరసమైన ధర లభించేట్లుగా జిల్లాలో సకల సౌకర్యాలు గైకొనబడినట్లుగా అసిస్టెంటు డైరెక్టరు శ్రీ సత్య నారాయణ తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయం తీసుకోడానికి చాలా కాలం పట్టవచ్చునని, అందువల్ల 30శాతం తాత్కాలిక సహాయం ఇవ్వాలని కోరారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామమూర్తి, కార్యదర్శి శ్రీ ఎ.ఆర్. జేగ్, కోశాధికారి శ్రీ వై. ఎస్. ఎస్. మూర్తి విన్నవేతనాల సవరణ కమీషన్‌ను కలుసుకొని, సబ్కమిటీ సభ్యులకు సిబ్బందికి సంబంధించి ప్రత్యేక వేతనం, గ్రాడ్యుయిటీ, పింఛను, ప్రస్తుత వేతనాలలోని లోపాలు గురించి చర్చించారు. గతంలకి సార్వత్రిక సూత్రాలపై అక్టోబర్ 4న ఈ సంఘం చర్చలు జరిపింది.

సచివాలయేతర కార్యాలయంలోని ఎల్. డి. సి. సూపరింటెండెంట్‌లను సచివాలయంలో మాదిరిగా జూనియర్ అసిస్టెంట్లు, అసిస్టెంట్, సెక్షన్ ఆఫీసరుగా మార్చాలని కోరారు. సమాన మైన పనికి సమాన వేతనం ఉండాలంటూ, సచివాలయం,ఇతర కార్యాలయాల సిబ్బంది స్కేల్స్ సమానంగా ఉండాలన్నారు.

కనీస వేతనాలు నిర్ణయించేలోగా, ప్రస్తుతానికి కనీస వెం జీతం రు. 350గా ఉండాలనీ, కరువు భత్యాన్ని పూర్తిగా వేతనం లో విలీనం చేయాలనీ, కనీస ఇంక్రిమెంటు రు. 10 ఉండాలనీ, పింఛనుగా 50 శాతం వేతనం , కనీస పింఛను రు. 160 ఇవ్వాలనీ , కనీస కుటుంబపింఛను రు. 320 ఇవ్వాలనీ, పదవీ విరమణ వయస్సు 58కి పెంచాలనీ, సర్కిల్ చార్జ్‌డ్, కాంటీజెన్సీ ఉద్యోగులను శాశ్వత సిబ్బందిగా ప్రకటించాలనీ కూడా ఈ సంఘం కోరింది.

'బాలబంధు' బిరుదు: రేడియో అక్కయ్య తిరస్కృతి

హైదరాబాదు, నవంబరు 22 : ఇటీవల బాలల అకాడమీవారు బాలల సాహిత్యానికి విశేషంగా దోహదం చేసినందుకు విశిష్ట సభ్యత్వ ప్రదానంతోబాటు ఇచ్చిన "బాలబంధు" బిరుదాన్ని శ్రీ ఎన్. రాఘవరావు (రేడియో అన్నయ్య) శ్రీమతి ఎన్. కామేశ్వరి నిరాకరించినట్లు తెలిసింది.

వీరు 1945లో "బాల" పత్రికను స్థాపించి నడుపు తున్నారని దాని సంపాదకత్వం నుండి వారిని అకాడమీ తొలగించినందుకు నిరసనగా ఈ చర్య గైకొన్నట్లు తెలిసింది.

రాజధాని వార్తలు

25 న ఎన్.సి.సి.దినోత్సవం

ఈనెల 25వ తేదీన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఎన్.సి. సి. విభాగం ఆధ్వర్యాన ఎన్.సి.సి. దినోత్సవం జరుగుతుంది. ఈ ఉత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి కవాతు చేసే అభ్యర్థుల వందనాన్ని స్వీకరిస్తారు.

ఇందిర జన్మదినోత్సవం

నారాయణ గూడాలో రాష్ట్ర యువజన కాంగ్రెసు (ఐ) నాయకుడు శ్రీ వి. హనుమంతరావు అధ్వర్యాన మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినోత్సవం జరిగింది. ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ నవాజుభాష్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ముఖ్యలతిథిగా కార్మిక శాఖ మంత్రి శ్రీ జి. వెంకటస్వామినిచ్చేశారు.

యువజన కాంగ్రెసు (ఐ) నిర్వహణా కార్యదర్శి శ్రీ ఎం. ఎ. కరీమ్, రాష్ట్ర అధ్యక్షుడు సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. గోపాల రెడ్డి, శ్రీమతి గాంధి చిత్రపటాన్నిపూల దండలతో అలంకరించారు. జంటనగరాల యువజన కాంగ్రెసు (ఐ) నిర్వహణ కార్యదర్శి శ్రీ గౌరి శంకర్ వందన సమర్పణ చేశారు.

ఎం. ఎల్. సి. ల కృతజ్ఞతలు

స్థానిక సంస్థలలోను, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్య సంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులకు, ప్రభుత్వోద్యోగులతో పాటు పెన్షన్ సౌకర్యం విస్తరింప చేసినందుకు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీయుతులు ఎం. బాలకృష్ణయ్య, డి. శివరామరాజు, ఎం. జె. మాణిక్యరావు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇతర సౌకర్యాలను కూడా ఈ ఉపాధ్యాయులకు కల్గించాలని శాసన మండలి సభ్యులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

మహావీర్ ఆసుపత్రిలో శ్రవణ శస్త్రచికిత్సా శిబిరం

ఇటీవల మహావీర్ ఆసుపత్రిలో హైదరాబాద్ (నార్త్) లయన్స్ క్లబ్ వారు నిర్వహించిన ప్రధాన శ్రవణ శస్త్ర చికిత్సా శిబిరానికి జిల్లాగవర్నరు డా. భాస్కరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

చైర్మన్ డా. చంద్రకాంత్ ఎం.జోషి ప్రసంగించారు. తొలత క్లబ్ అధ్యక్షుడు డి. సత్యనారాయన్ అతిథులకు సాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. మహావీర్ ఆసుపత్రిసూపరిండెంటెంట్ డా. ప్రవీన్ మెహతా, ఆసుపత్రి పని చేస్తున్న తీరును గురించి వివరించారు.కార్యదర్శి శ్రీ జి. మనోహర్‌రావు వందనసమర్పణ చేశారు.

ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు! ఎన్నివందలేళ్లయింది చూసి!

బొంబాయి, నవంబరు22:మొగల్ చక్రవర్తి షాజహాన్ భార్య ముంతాజ అధ్వర్యన వంతురాలు. ఆమె జ్ఞాపకార్థం నిర్మించిన తాజమహాల్ గురించి కాదుచెప్పు న్నది. మరొక విషయం. ఆమె మరణించిన ఇన్ని వందల ఏళ్ళకు ఆమెబంధువు ఒకరు పాపం పాకిస్తాన్ నుంచి వచ్చి ఈ తాజమహాల్‌ను సందర్శించాడు.

ఇంతకీ జరిగిందేమిటంటే ఇటీవల ఒక పాకిస్తాన్ జాతీయుడు ఢిల్లీ వచ్చాడు. ఆయనకు ఆగ్రా వెళ్ళి తాజమహాల్ చూడాలని హటాత్తుగా బుద్ధి పుట్టింది. మరేమో ఆయన పాస్‌పోర్టు ప్రకారం అందుకు వీలు లేదు.

ఆగ్రాలో బంధువు లెవరైనా వుంటే సులువుగా అనుమతి దొరుకుతుందని అధికారులు చెప్పారు. సరేనని ఆ పాకిస్తాన్ పెద్దమనిషి ఒక్క క్షణం ఆలోచించి ఆగ్రాలో తన బంధువులను జ్ఞాపకం తెచ్చుకున్నాడు. కీ. శే. షాజహాన్ ప్రియరాణి ముంతాజబేగం తన బంధువని,ఆమెను పరామర్శించాలని రాసిచ్చేశాడు.వెంటనే అతనికి అనుమతి ఇచ్చేశారు.

పాకిస్తాన్ రాయబారి శ్రీఅబ్దుల్ సత్తార్ మంగళవారం ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ, గుమాస్తా బుద్ధికి ఉదాహరణగా ఈ సంఘటన చెప్పారు.



అక్రమంగా జిగురు రవాణా : లారీ స్వాధీనం

(స్వకీయ విలేఖరి)

కరీంనగర్, నవంబరు 22 : కరీంనగర్ జిల్లా తాలూకాలోని కోనరావుపేట, వేములవాడ, మరిమడ్ల గ్రామ ప్రాంతం నుండి అక్రమ పద్ధతిలో జిగురును (లాక్షను) పేకరించి, దొంగ వాటుగా హైదరాబాదుకు చేరవేస్తున్న ఒక లారీని కేంద్రంపేట గ్రామం వద్ద అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు.

ఈ ప్రాంత అడవుల నుండి గత కొన్నాళ్ళుగా ఈ దొంగచాటు రవాణా జరుగుతున్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. ఈ అడవి ప్రాంత గ్రామాలకు చెందిన కొందరు కలసి ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని తెలుస్తున్నది.

దొంగచాటుగా జిగురును రవాణా చేయటానికి, ఆ రూటులో లారీ వెళ్ళినట్లు మరిమడ్ల గ్రామానికి చెందిన శ్రీ చెన్నమనేని రామారావు శ్రీ పర్వతనేని రామారావులు పసిగట్టి సిరిసిల్ల ఫారెస్ట్ రేంజర్ శ్రీ హుస్సానికి ఫిర్యాదు చేయటంతో ఆయన తన సిబ్బందితో మాటువేసి లారీని పట్టుకున్నారు.

సుమారు 70వేల రూపాయల విలువగల వందబస్తాల జిగురును, లారీని స్వాధీనం చేసుకొని కేసు నైలుచేశారు.

ఎ. పి. టి. 9050 నెంబరుగల ఈ లారీ నిజామాబాద్ జిల్లా నిల్లారెడ్డి తాలూకాలోని లింగంపేట గ్రామ వాస్తవ్యునిదని, ఇతని కుటుంబ సభ్యులకు హైదరాబాదులో జిగురును పాడిచేసే కర్మాగారం ఒకటివుందని, పట్టుబడిన జిగురు హైదరాబాదుకు చేరవేయాల్సినదేనని తెలుస్తున్నది.

లారీని పట్టుకున్నప్పుడు లారీడ్రైవర్, క్లీనర్‌లతోపాటు జిగురువ్యాపారంచేసే కోనరావుపేటకు చెందిన గంపవెంకటేశం, నిమ్మపల్లికి చెందిన చేపూరి నారాయణ అనే వ్యక్తులు లారీలోనే వున్నారని, పట్టుబడిన అనంతరం వారు పోయారని తెలుస్తున్నది.

అంధులకు ఉద్యోగాల రిజర్వేషన్ : ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 22

అంధులకు కొంతశాతం ఉద్యోగాలను రిజర్వు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ చెప్పారు.

ఆసియాలోని అంధుల ప్రథమసమావేశానికి ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, అంధులు ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం కలవారిగా రూపొందటానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదని శ్రీ దేశాయ్ తెలిపారు. ఈ విషయంలో అనధికార సంస్థల సహకారాన్ని ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వంలోని కొన్ని తరగతుల ఉద్యోగాలలోను, కేంద్రం అజమాయిషీలోగల ప్రభుత్వరంగ సంస్థలలోను అంధులకు ఒక శాతం స్థానాలను రిజర్వు చేయటానికి ఇటీవలే ప్రభుత్వం నిర్ణయించినట్లు అధ్యక్షోపన్యాసంలో కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి శ్రీమతి రేణుకాదేవి బర్కతకి వెల్లడించారు.

భారతదేశంలో 90 లక్షల మందిఅంధులు, దృష్టిదోషం కలవారు 450 లక్షల మంది ఉన్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. విద్యాబోధన, ఆధునిక చికిత్సచేసి ఆత్మస్థైర్యం కలవారిగా అంధులను రూపొందించటానికి సహాయం చేయాలన్నారు. అంధులకు సహాయం చేయటం వారిని పోషకత్వం కాదు, అది మన విద్యుక్త ధర్మం అని శ్రీ దేశాయ్ చెప్పారు.

భారతదేశంలో అంధత్వాన్ని నిరోధించటానికి చర్యలు తీసుకున్నారని, అంధత్వం ఏర్పడటానికి ప్రధాన హేతువులలో ఒకటైన మసూచి లొంగింపబడిందని ఆయన తెలిపారు. ఇతర కారణాలవల్ల అంధత్వం ఏర్పడకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు.

అంధులకు భారత ప్రభుత్వం పూర్తిగా సహకరించగలదని అనేక దేశాల నుంచి ఈ సమావేశానికి వచ్చిన ప్రతినిధులకు ప్రధాన మంత్రి చెప్పారు. ఇతర దేశాలు కూడా ఇదే విధంగా సహకారం అంధులకు అందించగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు : లాయర్ విశ్వనాథ్—సుభాష్ శామ్, శోభన, చిత్రాణి, రామ్ థియేటర్. మన వూరి పాండవులు—శాంతి, అలంకార్. శ్రీరామ రక్ష—వెంకటేశ, అజంతా. దేవుడు చేసిన మనుషులు—రీగల్. శివరంజని—సంగం. సీతాపతి సంసారం—రాజేశ్వర్, దీపక్, పద్మావతి. వయసు—సుదర్శన్ 35. కుమార రాజా—సుదర్శన్ 70. మరో చరిత్ర—సెలెక్ట్. అంగడి బొమ్మ—బసంత్, పారడైజ్. రామచిలక—అమర్. జగన్మోహిని—సాగర్. కట కటాల రుద్రయ్య—కమల్, అంజలి. రాధాకృష్ణ — అప్సర. సింహగర్జన—జగత్, రవళి రంగమ్మ—నోబుల్. రాజపుత్ర రహస్యం—శారద.

హింది : హిరాలాల్ పన్నాలాల్—దిల్ షాద్, సుధా, శమ్మీనుహాల్, శ్రీదేవి, సీరా, టిహాలి. త్రిశూల్—రామకృష్ణ. 70. దేవత—నవరంగ్, ప్రశాంత్, అల్కా. అబ్ క్యా హోగా—పారెస్. జయ్ విజయ్—శ్రీశాయి, రాయల్, క్రిష్ణ. అప్నా ఖూన్—అశోక్. ఆజాద్—విక్రాంతి, నటరాజ. అన్ జానే మే—కల్పన, సుల్తాన్—ఏ—హింద్—అత, ఆశా, మినర్వా. ఉస్తాద్ దోంకే ఉస్తాద్—మనోహార్. మై తులసీ తేరే ఆంగన్ కీ—రామకృష్ణ.35. కస్మే వాదే—సత్య. డాన్—తారక రామా. పతి పత్నీ ఔర్ వో—జమ్మద్. హంరాజు—రహత్. ఖాన్‌పుకార్—ప్రకాష్.

ఇంగ్లీషు—డైమండ్ స్మగ్గలర్—స్కైలైన్, సాప్‌సన్ అండ్ డిలైలా—బాలాజి. గిప్సీ లవ్—ఫ్రంగీత్. "షార్క్స్ ట్రెజర్"—శ్రీనివాస35. పేపర్ వెల్ ఫ్రండ్—లైట్ హౌస్. ఏజెంట్ 077 ఫ్రమ్ మోరియంట్ విత్ ఫ్లరీ — క్రింలాండ్. నైట్ రైడర్ ఫీవర్ — లిబర్టీ. ఓ డే ఆఫ్ ది జాకల్—ప్లాజా.

ఉదయం సినిమాలు

తెలుగు:— జగదేకవీరునికథ— బసంత్. రాము— రామ్‌థియేటర్. ఉమ్మడికుటుంబం— మీరా వేగుచుక్క — శాంతి. రామచింక— వెంకటేశ. జ్వాలాద్వీప రహస్యం—సంగం. అంగడిబొమ్మ— సుదర్శన్ 70. కటకటాల రుద్రయ్య— సుదర్శన్ 35, లాయర్ విశ్వనాథ్— విక్రాంతి, కొరడారాణి — అలంకార్. మరో చరిత్ర— అరుణి. బంగారు తల్లి — కల్పన. పురుషుడ్డి బతుకులు రహత్. విరికోట వీరుడు — సాగర్. గౌరి—మనోహర్. సర్కార్ ఎక్స్‌ప్రెస్ — సుభాష్. భూలోకంలో యుమలోకం — చిత్రాణి. జీవన తరంగాలు—శ్రీదేవి. మంచి వాళ్ళకు మంచివాడు — మినర్వా. గీత్ — శ్రీనివాస—35. మిస్సమ్మ—కమల్.

హింది:— భూమిక— రాయల్. సేరా రక్షక్— దిల్‌షాద్. జయ్ విజయ్— సుధా. సుమ్రాహి—అశోక్. హర్యాలీ ఔర్ రాస్తా—లత.కోరాకాగజ—జమ్మద్.కభీకభీ—నవరంగ్. షిరిడీకే సాయిబాబా— లిబర్టీ. జ్రిగిదోస్—ప్లాజా. ప్రేమ్ పూజారి — స్కైలైన్. కమ్మక్ష్—ప్రకాంత్. అందాజ — నటరాజ. సాస్తే జక్మే—అజంతా. జోహర్ మెహమూద్ ఇన్ హాంగ్‌కాంగ్—పారెస్.

మలయాళం:— అనియర— దీపక్.

రేవు కార్మికులకు బర్తరఫ్ నోటీసులు, గృహాలు ఖాళీచేయించడానికి వత్తిడి

బొంబాయి, నవంబరు 22 : దేశంలోని పెద్ద రేవులలో కార్మికుల సమ్మె నేడు కూడా కొనసాగినందున సరుకుదింపడం, ఎక్కించడం, కార్యకలాపాలు నిలిచిపోయాయి. కార్మికుల ఆందోళన భగ్నం చేయడానికి మద్రాసు, కాండ్లా రేవు యాజమాన్యాలు దమన నీతి చర్యలు సాగిస్తున్నట్లు కార్మిక సమాఖ్య ప్రతినిధి ఆరోపించారు. వెంటనే డ్యూటీలో చేరని ఎడల బర్తరఫ్ కాగలరని కార్మికులకు మద్రాసులో నోటీసులు అందాయని కాండ్లాలో కార్మికులనుక్వార్టర్సు ఖాళీ చేయమని వత్తిడి తెస్తున్నారని తెలిపారు. అయినా కార్మికుల మనోనిబ్బరం దెబ్బతినలేదని, డ్యూటీకి గైరు హాజరవుతూనే వున్నారని వివరించారు. నేటికి సమ్మె ప్రారంభమై ఆరవరోజు.

ఢిల్లీ చర్చలు విఫలమయినందున, కార్మిక నాయకులు శ్రీ కులకర్ణి, శ్రీ మనోహర కొత్వాల్ బొంబాయికి వస్తున్నారు. భావి కార్యక్రమం నిర్ణయిస్తారు.

బొంబాయి రేవులో కొద్దిమంది మాత్రమే పనులకు హాజరయ్యారు.

మద్రాసు రేవులో సైన్యాన్ని దించి యోగించే ఆలోచనను మద్రాసు పోర్టుట్రస్టుల అధ్యక్షుడు శ్రీ వి. సెల్వరాజు ప్రకటించారు.

భారత ప్రధాన రేవులకు వచ్చే నౌకలను ప్రపంచంలోని అన్ని రేవులలో బహిష్కరించవలసిందిగా అంతర్జాతీయ రవాణా కార్మికుల సమాఖ్యను కోరులామని అఖిలభారత రేవు డాక్ కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కులకర్ణి తెదిరించారు.

సమ్మె జరుగుతున్న రేవులలోకి సరుకులు దించే నౌకలను తెచ్చేందుకు రేవుల అధికారులు ప్రయత్నిస్తేనే తాము సైనిధంగా కోరుతామని ఆయన అన్నారు.

దీంతో ఆరు రోజులుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న రేవు, డాక్ కార్మికుల సమ్మెలో నూతన పరిణామం వచ్చింది.

వచ్చే రెండు రోజుల్లో సార్ కార్మికులు తగినంతమంది పనిలోకి రాకపోతే, రేవులో నౌకలకు సరుకులు ఎత్తడానికి, నౌకలనుండి సరుకులు దింపడానికి సైన్యాన్ని వినియోగించేందుకు అనుమతించవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయదలచామని శ్రీ సెల్వరాజు ప్రకటించారు. సమ్మెదారులు వెంటనే పనిలో చేరకపోతే వారిపై క్రమశిక్షణా చర్య తీసుకోబడుతుందనీ వార్తా పత్రికలలో ప్రకటనలు వేయించారు.

శ్రీ కులకర్ణి ఢిల్లీ నుండి బొంబాయికి విమానంలో తిరిగి వచ్చారు. మద్రాసు, విశాఖపట్నం, కాండ్లా, రేవుల అధికారులు దమన చర్యలకు పూనుకుంటున్నారని, నౌకలను రేవులోకి తెచ్చి సరుకులు దింపడం ద్వారా సమ్మెను విఫలం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే యిలాంటి పద్ధతులను అధికారులు విరమించుకోనకపోతే ప్రపంచ వ్యాప్తంగా భారత నౌకలను బహిష్కరించమని కోరుతామన్నారు. ఇష సుసారం రేవు అధికారుల నుండి డబ్బు గుంజడానికి సార్ కార్మికులు ప్రయత్నిస్తున్నారని శ్రీ సెల్వరాజు ఆరోపించారు.

వివిధ రేవులలో పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు.

కలకత్తా రేవులో 9నౌకలు, హల్దియాలో రెండు నౌకల విషయంలో సరుకులు ఎత్తడం, దింపడం జరిగిందని రేవు అధికారులు చెప్పగా, ఆదేమీ జరుగలేదని సమాఖ్య ప్రతినిధి చెప్పారు.

4 సమాఖ్యల ప్రతినిధుల సమావేశం

సమ్మె పరిస్థితిని గురించి చర్చించేందుకు శుక్రవారం న్యూఢిల్లీలో నాలుగు రేవు, డాక్ కార్మికుల సమాఖ్యల ప్రతినిధుల సమావేశాన్ని కేంద్రమంత్రి శ్రీ చాండ్ రాప్ పిలిచారు.

వచ్చే బడేంద్లు అన్ని రేవులలో పారిశ్రామిక శాంతి సాధనకు ప్రభుత్వం అత్రంగా వున్నందున అన్ని సమాఖ్యల ప్రతినిధులను శ్రీ చాండ్‌రాప్ ఈ సమావేశానికి ఆహ్వానించారు.

జాగ్వార్‌చర్చలతో ప్రయివేటు పార్టీలకు సంబంధంలేదు

న్యూఢిల్లీ, నవంబరు 22: భారత విమాన బలానికి జాగ్వార్ విమానాల కొనుగోలుకై సాగిన సంప్రతింపులలో ఏదశలోనూకూడా ఏ ప్రయివేటు పార్టీ ఏరాంటి సంబంధం పెట్టుకోలేదని రక్షణ మంత్రి శ్రీ జగజీవన రాం లోక్‌సభలో ప్రకటించారు. పూర్తిగా బ్రిటిష్ ప్రభుత్వ నిర్వహణలో గల సంస్థతోనే సంప్రతింపులు జరిగాయని వెల్లడించారు.

శ్రీ వి.పి.సాదే వేసిన ఉపప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. ఆ ఉపప్రశ్న తయారు చేసిన రీరుకు సభాపతి అభ్యంతరం తెలిపారు. సభ్యుని వ్యాఖ్యలు కొన్ని నమోదు చేయబడరాదని ఆదేశించారు.

జాగ్వార్‌కు సంబంధించిన రెండు ఉపప్రశ్నలకు జవాబులిచ్చాక తదుపరి ప్రశ్నను సభాపతి ప్రస్తావించడం పట్ల కాంగ్రెసు, కాంగ్రెసు(ఇం) సభ్యులు నిరసన తెలిపారు.

సభాపతి తీర్పుకు లోబడి ఈ విషయమై అన్ని ప్రశ్నలకు సమాధాన లివ్వడానికి తాను సిద్ధమేనని రక్షణమంత్రి తెలియజేశారు. ప్రశ్నోత్తరాల సమయం విస్మరించే విషయంలో తమను వత్తిడి చేయవద్దని సభాపతి వ్యాఖ్యానించారు. సభ్యులు చర్చ కోరితే నిబంధనల ప్రకారం ఒక పద్ధతి వుందని సూచించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో 20 ని. సేపు వ్యవహార నిర్వహణ సాగకుండా శ్రీయుతులు కె. సి. తిమ్మిక్రిష్ణన్, సౌగత్‌రాయ్, లక్ష్మన్, సి. ఎం. సయీద్, అలగేశన్, కె. గోపాల్ అడ్డుపడ్డారు. శ్రీ సాదే, ప్రతిపక్ష నాయకుడు శ్రీ స్టీఫెన్ తరచు లేచి నిరసన తెలిపారు. ప్రతిపక్షాల నడవడికట్ల జనతా సభ్యులు ఆక్షేపణ వ్యక్తం చేశారు. శ్రీ విద్వర్ధ్ధ ఫలితో ఉప ప్రశ్నకు జవాబిస్తూ జాగ్వార్‌కు సంబంధించి ప్రస్తుత టెక్నాలజీనేగాక అందులో మున్ముందు కానవచ్చే పరిణామాలను కూడా ఉభయ దేశాలు పరిశీలించి ప్రయోజనం పొందగలవని శ్రీ రాం వెల్లడించారు. రాయల్ విమాన బలంనుంచి వీటిని తెచ్చుకుంటున్నట్లు చెప్పడం సరికాదన్నారు. ఒప్పందం రెండు దేశాలు. తు. చ. తపకుండా పాటించడానికి వీలుగా తగిన జాగ్రత్తలు తీసుకోబడినవని తెలిపారు.

పాకిస్తాన్ తన విమాన స్థావరాలు చాలా వాటిని లోపలగావున్న ప్రాంతాలకు మార్చుకలదన్నారా? అని శ్రీ జ్యోతిర్మయి బోసు ప్రశ్నించారు. పాశ్చాత్య ప్రపంచంలోని యుద్ధోన్మాదులకు లాభించే విమానాలను విమానాల కొనుగోలుకు పెద్ద మొత్తాలు ఇలా ఖర్చుచేయడం అవసరమా? అని అడగగా, జాతీయభద్రత దృష్ట్యా ఇలాంటి విమానాలు మనకు అవసరమేనని రక్షణమంత్రి నొక్కి చెప్పారు. మన వాతావరణానికి అనుగుణంగా ఈ విమానాలలో మార్పులు చేయబడగలవని హామీ నిచ్చారు. మరికొందరి ప్రశ్నలకు సమాధానమిస్తూ జాగ్వార్ కొనుగోలుకు మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకున్న పరిస్థితులు వివరించారు. మాజీ విమాన బలాధిపతి,ప్రస్తుత విమాన బలాధిపతి అభిప్రాయాలు కూడా ముందుగా తీసుకోవడం జరిగిందన్నారు. దెబ్బ కొట్టడం, నేలమీదనుంచి దెబ్బతీయడం పనులలో ఈ రకం విమానాలకు ప్రత్యేకత కలదన్నారు.

కొత్తకారు ఇంజను ఉత్పత్తి ప్రతిపాదన లేదు

న్యూఢిల్లీ, నవంబరు 22: కొత్తరకం కారు ఇంజను దేశంలోఉత్పత్తి చేసే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని లోక్‌సభలో తెలియ జేశారు.

ఆటోమొబైల్ పరిశ్రమను అధునికం చేయడానికి, పాసింజర్ కార్ల ఇంధనం వాడకం తగ్గించే అవకాశాల గురించి పరిశోధన జరుగుతున్నట్లు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి కుమారి అబ్రామైతి తెలిపారు.

వ్యభిచార వృత్తి నిర్మూలనకు లోక్‌సభ సభ్యుల సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 22: ఈడొచ్చిన బాలికలు, యువతులు సాంఘిక, ఆర్థిక వత్తిడులు మూలంగా వ్యభిచార వృత్తిలో దిగడం పట అన్ని పార్టీల సభ్యులు లోక్‌సభలో తమ ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యభిచార నిరోధం (వరణ) బిలు పై చర్చలో సభ్యులు ఈ దురాచార నిర్మూలనకు కొన్ని సూచనలు చేశారు. బిలు ను విద్య మంత్రి శ్రీ పి. సి. చుందర్ ప్రతిపాదించారు.

శ్రీ ఎల్. ఎన్. నాయక్ (జ) ఇలాంటి యువతులకు ఏదయినా వృత్తి నేర్పితే వారు ఆ జీవనం నుంచి బయటపడగలరని చెప్పారు. శ్రీ రాజగోపాల్‌నాయుడు(కాం—ఇం) దురదారిద్ర్యానికి ఎక్కువ మంది గురవుతున్నందున, ఆ వర్గాలకు చెందిన స్త్రీలు కూడా ఎక్కువగా ఈ వృత్తిలో దిగవలసి వస్తోందని అన్నారు. శ్రీ వాయలార్ రవి (కాం) ధనిక అరబ్‌లు మనదేశం వచ్చి పేదముసిలి బాలికలను పెళ్ళాడి వారి ఖర్మానికి వారిని వదలి వేయగా చివరకు అలాంటి బాలికలు కూడా ఈ వృత్తిలో దిగుతున్నారని తెలిపారు.

6½ శాతం అభివృద్ధి ప్రణాళిక లక్ష్యం: చెన్నారెడ్డి వివరణ

హైదరాబాద్, నవంబరు 22: 1978—83 రాష్ట్రవంచవర్ష ప్రణాళిక ముసాయిదా లక్ష్యము రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో 6.2 శాతము అభివృద్ధిని సాధించడమేనని ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి వెలికరులకు చెప్పారు.

ముసాయిదా ప్రణాళిక అంతర్గతి8.20 లక్షల ఉద్యోగాలను ప్రణాళిక సృష్టిస్తుందని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

పునర్నిర్మయింప బడిన కనీస అవసరాల కార్యక్రమానికి రు. 358 కోట్లు కేటాయింప బడింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ విశేంద్రీకరణ దోరణి దృష్ట్యా పరిశ్రమలు,గనులకు కేటాయింపు పెంచబడింది. ఇది గ్రామాభివృద్ధికి దోహదం కల్గుతుంది. అంతేగాకుండా పారిశ్రామికాభివృద్ధి, అభివృద్ధి సాధన విషయంలో ప్రాంతీయ మానతను సాధించేందుకు దోహదం చేస్తుంది. సామాజిక సేవల రంగంలో మెరుకబడిన తరగతుల సంక్షేమానికి కేటాయింపు 1.8 శాతం నుండి 6.1 శాతానికి పెంచబడింది. కనీస అవసరాల కార్యక్రమం క్రింద గ్రామీణ మంచినీటి సరఫరాకు తగ్గిన అస్టికన్నా ఎక్కువ కేటాయించడం జరిగింది. పెంచడమయింది.

కనీసావసరాలకార్యక్రమం

ఇందుకు రు. 358 కోట్లు 44 లక్షల కేటాయింప బడింది. దీనిలో ఎక్కువ కేటాయింపు రు. 113 కోటు బస్తీ నీటి సప్లయికే విడదీశారు. రు. 80 కోట్లు గ్రామీణ రహదార్లకు రు. 49 కోట్లు ప్రాథమిక విద్యకు ప్రత్యేకించారు. రు.35 కోట్లు వ్యవసాయ కూలీలకు ఇండ్ల స్థలాలు క్రింద ఖర్చు చేస్తారు. గ్రామీణ విద్యుదీకరణకు రు. 20 కోటు.

కలగలుపుగా వున్నరంగాలకు 0.3 శాతం నుంచి 2.4 శాతానికి కేటాయింపు పెరిగింది.

పెట్టుబడి సహాయం

ఆంధ్రప్రదేశ్‌కు పూర్వం ఈ విషయంలో న్యాయమయిన వాటాలభించలేదు. అందువలన రానున్న బడేంద్లలో నీటిని లభించజేసే చర్యలు తీసుకోబడుతాయి. వాణిజ్య సహకార బాంకుల బుణాలు 1978లో రు. 257 కోట్లు కాగా 1982లో రు. 721 కోట్లకు పెరగగలవు. టర్కం బుణాలు రు. 152 కోట్లు నుంచి రు. 259 కోట్లకు పెరుగుతాయి. మొత్తం బడేంద్లలో పరపతి కల్పన రు. 3287 కోట్ల మేరకు జరుగుతుంది.

ఉపాధి కల్పన

ఈ ఖర్చుల ఫలితంగా 5.15 లక్షల ఉద్యోగాలు ప్రణాళికాంతానికి సృష్టించ బడగలవు. ఆర్థిక వ్యవస్థలో 6.2 శాతం పెరుగుదల

గంటల పంచాంగం

1978 నవంబరు 23 గురువారం శ్రీ శాలివాహన శకము నందు కార్తిక బహుళ అష్టమి సా. 4—03, పుష్య సా. 4—17, పూర్వా రా. 1—05 ల 2—51 కు.

1978 నవంబరు 24 శుక్రవారం బహుళ నవమి సా. 5—59, పూ. ఫ. సా. 6—41, పూర్వా రా. 2—24 ల 4—07 కు.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఎరుగలేయని యెఱవరించిన
పరవరి యశ్శీయనుం తన మనంబునకిన్ దా
నొరులకు నిచ్చి పేయకునికి
నరయంబయి నరమ ధర్మపథమున్ శిక్షిన్.
(సుపాలాగతము)

శ్రీ శాలివాహన శకం. కార్తిక బహుళ అష్టమి గురువారం

శ్రీమతి గాంధిచే హక్కులఉల్లంఘన

శ్రీమతి గాంధి సభాహక్కులని ఉల్లంఘించినట్లు లోక సభ హక్కుల సంఘంవారు అంటున్నారు. ఆమె ప్రధాన మంత్రిగా ఉంటున్నప్పుడు తమ అధికారాన్ని దుర్వినియోగంచేసి తమ కుమారుడితో సంబంధంకల మారుతీ సంస్థ వ్యవహారాలని గురించి వెలువడవలసిన సమాచారం సభలో వెలువడకుండా చేశారని అంటున్నారు.

శ్రీమతిగాంధి అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగాలుజరిగాయన్న ఆరోపణల మీద విచారణలు జరిగాయి. ఇంకా కొన్ని విచారణలు జరగవచ్చు. జూన్, 1975 లో ఆమె ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పు వచ్చిన అనతికాలంలోనే ఆమె ఇస్తారో ఎవరికివారే నిర్ధారణ దేశంలో అత్యవసర పరిస్థితిని చేసుకొనవచ్చు.

రిజర్వేషన్ల అమల్లో బీహార్ ప్రభుత్వం అసమర్థత: అర్స్

పాట్నా, నవంబరు 22

వెనుకబడిన కులాలవారికి ఉద్యోగాలలో 20 శాతం కేటాయించేముందు, కేంద్ర ప్రభుత్వం నియమించిన వెనుకబడిన తరగతుల కమిషన్ నివేదిక అందేవరకు బీహార్ ప్రభుత్వం వేచి వుండవలసిందని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సు వ్యాఖ్యానించారు.

26 వ తేదీన సమస్తిపూర్ లోక్‌సభ నిన్నిక జరగబోతున్న సందర్భంగా శ్రీ అర్సు ఇక్కడికి వచ్చారు. ఈ ఎన్నికలో రిజర్వేషన్ సమస్య కీలకమైన పాత్ర వహించగలదని ఆయన విలేకరులతో చెప్పారు.

వెనుకబడిన కులాలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఏర్పాటు చేసే విషయంలో బీహార్ ప్రభుత్వం అసమర్థంగా వ్యవహరించిందని (శ్రీ అర్సు) విమర్శించారు. ఏ అంశం విషయంలో ఎలా వ్యవహరించాలో తెలియక పోతే సమస్యలు ఏర్పడతాయని, బీహార్‌లో అదే జరిగిందని ఆయన అన్నారు.

రిజర్వేషన్ల విషయంలో బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ అటు వెనుకబడిన తరగతులనూ గాని, ఇటు స్వంత పార్టీ వారిని గాని సంతృప్తి పరచలేక పోయారని శ్రీ అర్సు వ్యాఖ్యానించారు.

తమ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు ప్రభుత్వ ఉద్యోగాలో 40 శాతం కేటాయించడం గురించి ప్రస్తావిస్తూ, రిజర్వేషన్ల గురించి దీర్ఘకాలం క్షుణ్ణంగా పరిశీలించి దీనిని అమలు చేశామని, అందువల్లనే సమస్యలు తలెత్తలేదని ఆయన అన్నారు.

బీహార్ ప్రభుత్వం తొందరపాటుతో, అకాలంలో వ్యవహరించిందని శ్రీ అర్సు చెప్పారు. సమస్తిపూర్ ఎన్నికలో రిజర్వేషన్ల సమస్య తమ పార్టీకి అనుకూలమైన అంశమని ఆయన అన్నారు.

డిశంబరు 9 న హిందుస్తానీ గాత్ర సంగీతం పోటీలు

హైదరాబాదు, నవంబరు 21:

డిశంబరు 8 నుండి 11 వరకు జరిగే సంగీతోత్సవాలపై రాష్ట్ర సంగీత నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు ప్రకటన చేస్తూ కర్ణాటక గాత్ర సంగీతం బందరులో జరుగుతుందని హిందూస్తానీ శాస్త్ర సంగీతం పోటీలు హైదరాబాదులోనే డిశంబరు 9 న జరుగుతాయని ఆ పోటీలలో 25 ఏళ్ళకు లోబడిన ప్రౌఢ నట్లు కాని వారు పాల్గొనవచ్చునని దరఖాస్తులు డిశంబరు మొదటి తేదీలోగా స్థానిక అకాడమీ ఆఫీసుకు చేరాలని వారు తెలియజేశారు.

మాడూరి సమస్య

(ఈ క్రింది 'మా వూరి సమస్య' వంటివెనా గందరికి ఒక నెలరాజుల పాటు ఆంధ్రపత్రిక వరవులాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి వంపగలము. ఈ సమస్య పోస్టు కార్డుల వంపిన మాత్రమే ప్రాపి సంపవలయును.)

గాదే గూడూరు కొరత

ఇక్కడ కరంటు ఉంది. కాని వీధి దీపాలు వెలగవు.

జె. ఆర్. సుబ్రమణ్యం, గాదే గూడూరు, ప్రొద్దుటూరు తాలూకా (కడప జిల్లా)

స్వయమభటవేమవరంలో...

గామీణ రేడియో లేదు. వార్తా పత్రికలకీ వేమునోచుకో లేదు.

డి. ఎస్. ఆర్. సుధాకరరావు, స్వయమభట్ల వేమవరం, నూరేపల్లిపోస్టు వయా భట్టి ప్రోలు, రేపల్లె తాలుకా (గుంటూరు)

చోటూరు సమస్య

మా వూరిలో వీధిదీపాలు వెలగటం లేదు. కరెంటుసరఫరా మాత్రం 7 సంవత్సరాలుగా ఉంది.

దేకల సత్యనారాయణ, తండ్రి పేరు పుల్లయ్య, పోస్టు వూటూరు, కరీంనగర్ 505505

అమలుపరచి తమకి వ్యతిరేకంగా ఎటువంటివిమర్శా వెలువడకుండా ఏర్పాట్లు చేసుకున్నారు. అత్యవసర పరిస్థితి కాలంలో ఆమె కుమారుడు శ్రీ సంజయ్‌గాంధీని ఆమె పార్టీవారు అధికంగా పొగడి ఆయనే ఒక పెద్ద రాజకీయ నాయకుడుగా చిత్రించిన సంగతి సర్వలోక విదితం. ఎమర్జెన్సీకాలంలో శ్రీమతి గాంధి ప్రభుత్వం కుమారు పంథొమ్మిది నెలలబాటు ఎందరో ప్రతిపక్షాల వారిని నిర్బంధించిన సంగతి కూడా ఇప్పుడు అందరికీ తెలుసు. ఈ పనులన్నీ ఏవైనా చట్టాలకి వ్యతిరేకమా అన్న ప్రశ్నకి సమాధానం చెప్పటం కష్టం. అసలు ఎందరో జనం ఆమె చేసినదంతా సమర్థనీయమయినదే అని కూడా అంటున్నారని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. శ్రీమతిగాంధి నాయకత్వాన్ని ప్రశ్న లేకుండా స్వీకరించే వారికి ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో 1977 ఎన్నికల కాలం నుంచి మంచి గెలుపు లభిస్తూనేఉంది. చిక్కమగళూరు ఎన్నికలతో ఆమె నడివడిక కూడా బాగా మారుతోంది. ఎన్నికలలో పాల్గొనబోమనిఅన్న ఆమె, తాము రెండుసార్లు చీలిక కాంగ్రెసుపార్టీ సమైక్యత పట్ల అయిష్టం కాకపోయినా ఔదాస్యం ప్రదర్శించిన ఆమె ఈ ఎన్నికలో విజయం అనంతరం కాంగ్రెసు పార్టీ ఒకటి కావాలని అంటున్నారు. ఇటీవల బ్రిటన్ వెళ్ళిన సందర్భంలో ఆమె మరోకసారి తమ ప్రాణానికి అపాయం ఏర్పడినట్లు చెప్పారు.

లోక్‌సభలో కొంత సమాచారం ఏదో వెలువడకుండా ఆమె అడ్డుపడ్డారన్న తీర్పుని సుమారు ఒక దశాబ్దంపాటు జరిగిన దాని నంతటినీ దృష్టిలో ఉంచుకుని మరీ పరిశీలించాలి. లోక సభవారు ఆమెని అభిశంసించవచ్చు. ప్రజాస్వామ్య సంస్థలంటే శ్రీమతిగాంధికి ఎంత గౌరవమో గత చరిత్రనిబట్టి ఎవరికివారే నిర్ణయించుకొనవీచ్చు. లోక్‌సభలో కొందరి అభిప్రాయాలకి కూడా ఆమె ఎంత విలువ వచ్చిన అనతికాలంలోనే ఆమె ఇస్తారో ఎవరికివారే నిర్ధారణ దేశంలో అత్యవసర పరిస్థితిని చేసుకొనవచ్చు.

సర్వోదయ నాయకుడి జీవిత చరిత్ర

శ్రీ జయప్రకాశ్‌నారాయన్ రాజకీయ జీవిత చరిత్ర: ఇంగ్లీషు మూలం: శ్రీ అజిత్ భట్టాచార్యజీ, తెలుగు అనువాదం: శ్రీ ఈదుల బలరామిరెడ్డి, ప్రచురణ: శ్రీ ఈదుల బలరామిరెడ్డి, 8బై 56 కమలానగర్, హైదరాబాద్ — 36 (ఆంధ్రప్రదేశ్), పేజీలు: 228, ప్రథమ ముద్రణ, జనవరి 1978 వెల: రు.15 ప్రతులకు: నవ్యజ్యోతి పబ్లికేషన్స్, ఏలూరు లోడ్, విజయవాడ—2

ఫెన్నార్ బ్రాక్‌వేచే భారతీయ లెనిన్‌గా వర్ణించబడిన శ్రీ జయప్రకాశ్‌నారాయన్ 1902 అక్టోబరు 11 వ తేదిన లెనిన్యా డిపార్ట్‌మెంట్ ఉద్యోగి శ్రీ హర్షదయాల్‌కు బిహార్ రాష్ట్రంలోని సీతాబదేరా గ్రామంలో జన్మించారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయనకు జాతీయ స్వాతంత్ర్యభావాలు కల్గిన పుస్తకాలు, పత్రికలు, స్వాతంత్ర్యమే మా జన్మ హక్కు అనే నినాదముతో ప్రభావితుడైన తండ్రి ఉత్సాహము తోడుకూడా భారత స్వాతంత్ర్యోద్యమం పై అభిమానము కల్గింది. త్యాగ మూర్తుల చరిత్ర, బంకించంద్ర చటర్జీ నవలలు, థీవెలా జీవితము స్వాతంత్ర్య పోరాటం వైపుకు జయప్రకాశ్ దృష్టిని మరల్చినది. పాట్నాలో కాలేజీ చదువులో ఉండగా దక్షిణాఫ్రికాలో గాంధిజీ జాతి విచక్షణ మీద జరిపిన పోరాటం, బెంగాల్ విప్లవకారుడిచ్చిన సాహిత్యం జయప్రకాశ్‌లో దేశభక్తిని పెంపొందించినవి. ఇంగ్లండు వెళ్ళి ఉన్నతాభ్యాసం చేయవలసిందిగా పెద్దలు కోరగా, తన మాతృదేశాన్ని బానిసత్వంలో ఉంచిన దేశంలో చదవవని చెప్పి, బ్రిటిష్ ప్రభుత్వ వలస విధానం నుండి పోరాటం ద్వారా విముక్తి పొందిన అమెరికా ఎడ అభిమానం కల్గి ఉన్నత విద్యకు శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్లారు. అమెరికా చేరగానే చదవడానికి సీటు దొరకనందున, సీటు దొరకువరకు కూలి పని చేయనారంభించారు. మిత్రులు చిట్టి పేక ఆడుతున్నప్పటికి తావందుకు పూనుకోలేదు. అమెరికాలో విద్యాభ్యాసం చేసే సమయంలో ఆర్థిక ఇబ్బందులను తీర్చుకునేందుకు తోటలలోను, హోటల్సులోను పని చేయుడమే గాక భారతీయ అవుషధ మూలికలను అమ్ముచూ జీవనం గడిపారు. ఎం. ఏ. పట్టము పొందుటకు "సాంఘిక న్యవస్థ—దాని పరిణామాలు" అన్న విషయం మీద సిద్ధాంతం వ్రాయడమేగాక, సాంఘిక న్యాయం మీద అమెరికా పత్రికల్లో అనేక వ్యాసాలు వ్రాసి ప్రచురించారు. తల్లికి జబ్బు చేయడముతో డాక్టరేట్ డిగ్రీ పని పూర్తిచేయకుండానే ఇంగ్లండు మీదుగా భారత దేశానికి తిరిగి వచ్చారు. అమెరికాలో చదువుతూ వుండగా పోలెండ్‌కు చెందిన కమ్యూనిస్టు లెక్చరర్ ప్రభావం వల్ల మార్క్సిస్టు భావాలలో విశ్వాసంకుదుర్చుకున్నారు. కాని భారత స్వాతంత్ర్య పోరాటాలను వ్యతిరేకించే అమెరికన్, బ్రిటిష్, భారతీయ కమ్యూనిస్టు పార్టీలు ఎడ, స్టాలిన్, ఎం. ఎన్. రాయ్ భావాలఎడ వ్యతిరేకత కల్గిందే! భారత స్వాతంత్ర్య పోరాటాలను నమర్థించిన లెనిన్ భావాలతో జైప్రకాశ్ ఏకీభవించారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలకు వ్యతిరేక భావాలు గల అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ (కామింటర్) విధానాలను కూడా జైప్రకాశ్ అంగీకరించలేదు. ఈ నాడు జైప్రకాశ్ గాంధీజీ, యం. ఎన్. రాయ్ భావాలకు పూర్తిగా అనుకూలురు.

భారత దేశం తిరిగి వచ్చిన తదుపరి గాంధీజీ ఎడ గొప్ప గౌరవం కల్గిఉన్నప్పటికి వారి మితవాద ధోరణిని అంగీకరించక కాంగ్రెస్‌ను లీవ్ర పోరాట శక్తిగాను, కార్మిక, కర్షకులకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్గించే తీరున నడవడానికి కాంగ్రెస్‌లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీని ఏర్పరచారు. వామ పక్షీయులందర్ని ఏకం చేయడానికి రాయిస్టులిస్ట్, కమ్యూనిస్టుల్ని కూడా కాంగ్రెసోషలిస్టు పక్షంలో చేర్చుకున్నారు. ఇతర సోషలిస్టు నాయకులిందు కంగీకరించక పోయినా జైప్రకాశ్ ఎడ గల గౌరవం వల్ల మిన్నకున్నారు. కానీనెత్తే ఇతర పార్టీలను వశం చేసుకో, లేదా వాటిని విచ్ఛిన్నం చెయ్య అనే విధానాన్ని అనుసరించే కమ్యూనిస్టులు కాంగ్రెస్ సోషలిస్టుల్ని కమ్యూనిస్టులుగా చెయ్యడానికి లీవ్ర కృషి చేస్తూ సోషలిస్టు పార్టీని విచ్ఛిన్నం చెయ్యడానికి పూనుకోగా కమ్యూనిస్టుల్తో జయప్రకాశ్ పూర్తిగా సంబంధాలను తెగతెంపులు చేసుకున్నాడు. 1942 పోరాటానికి ముందు జైలులో జి. పి. తో పాటు ఉపవాసానికి పూనుకుని, హిట్లర్ రష్యాపై దాడి చెయ్యగానే కమ్యూనిస్టులు ఉపవాసం నుండి విరమించుకుని మౌనం చేశారు.

1940 వ్యక్తిగత సత్యాగ్రహం తదుపరి జె. పి. అరెస్టు చేయబడ్డారు. ఆయన జైలులో ఉండగానే 1942 క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమయ్యింది. ఆ పోరాటాన్ని విస్తృత జాతీయ పోరాటం చెయ్యడానికి బస్వన్ సింగ్, రామానంద మిశ్రాలతో కలసి హజారీబాగ్ జైలునుండి గోడలు దూకి తప్పించుకున్నారు. నేపాల్ సైనికుల పాలి పోతున్నప్పుడు అరెస్టు గావించడానికి ప్రయత్నించిన పోలీసులను జె. పి. నేలకొల్పిన గొరిల్లా సైనికులు విఫలం చేశారు. 1942 ఉద్యమాన్ని వీరోచితంగా స్వాతంత్ర్య సైనికుల సహాయంతో నడిపాడు. కాని ఫ్రాంటియర్ మెయిల్‌లో ప్రయాణిస్తుండగా బ్రిటిషు ఆఫీసర్లు "మఫ్టీలో" వచ్చి అరెస్టు చేశారు. దాంతో పటాన్సు గొరిల్లాలతో సంబంధం పెట్టుకోవడానికి వీలు కాలేదు. ఆగ్రా జైలులో బంధించబడ్డాడు. లోహియాను కూడా అక్కడకు చేర్చి స్వాతంత్ర్య పోరాటం వివరాలు లాగడానికి ప్రయత్నించినా సోషలిస్టు నాయకు లిద్దరు బాధలకు గురి అయ్యి కూడా వివరాలివ్వ నిరాకరించారు. 1946 లో జైలు నుండి విడుదల చేయబడ్డారు. 1947 లో స్వాతంత్ర్యం వచ్చింది. గాంధిజీ వలె సోషలిస్టులు మత ప్రాతిపదిక మీదనే దేశ విభజన జరగరాదన్నారు. ఉపప్రధాని పదవి ఇస్తానన్నా తీసుకోన్నాడు. జె. పి. కి. పదవి కాదు ప్రజాసేవ ముఖ్యం. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం ఆర్థిక స్వాతంత్ర్యం కోరుతూ, ఒక సేవా సెమాన్ని స్థాపించాలన్న గాంధీజీకి జయప్రకాశ్ వ్యతిరేకులయ్యారు.

1948 మార్చి 19నుండి 21 వరకు జరిగిన కాంగ్రెస్ సోషలిస్టు మహాసభ కాంగ్రెస్ నుండి విడిపోయి సోషలిస్టు పార్టీగా పని చేయడానికి, ఏకపార్టీ విధానాన్ని గుర్తు పరిసేలనకు ఫాసిసు నియంతృత్వాన్ని ఏర్పడకుండా చేయడానికితీర్మానించుకున్నది. తదుపరి జరిగిన విప్లవాలలో, సోషలిస్టులు భగినతంగా బలం సంపాదించుకున్నారు. అన్నికృత లేక పోతే సోషలిస్టులు ఈ సరికి అధికారంలోకి వచ్చి ఉండేవారు.

కాని వారిలో విభేదాలు ఏర్పడి మేధావుల మొండి పట్టుదలలు సోషలిస్టు పార్టీని నీర్వీనని. కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ కలిసి, ప్రజా సోషలిస్టు పార్టీ ఏర్పడినా లాభం లేక పోయింది. సంయుక్త సోషలిస్టు పార్టీ ఏర్పడింది గాని సోషలిస్టులంతా అందులో చేరలేదు ఇతర పార్టీల్లో చేరిన సోషలిస్టు లంతా అవమానాలకు గురి చేయబడ్డారు. ఫాసిస్టు పాలనకు వంత పాడ్తున్నవారుగా పరిగణించబడ్డారు. అయినా వారి కీకాపి వివేకోదయం, కల్లక పోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా అన్ని పార్టీల్లో ఉన్న సోషలిస్టులు ఒకే త్రాటి పైకి వస్తే త్వరలోనే అధికారం వారి చేతుల్లోకి రాగల దవడంలో సందేహం లేదు. ఇతర పార్టీలలో కలిసివున్నప్పుడెల్లా సోషలిస్టులే నష్ట పోయారు. జనతా పార్టీలో ఆ పని జరగదు. ప్రతి చోట సోషలిస్టు కవ్వెలు ఏర్పాటు చేసి తమ బలం పెరిగేట్లు చేసుకోవాలి.

సోషలిస్టు పార్టీ చీలికలు, నెహ్రూ ఏత్తుగడలు (ఈ విషయాన్ని ఎవ్వరూ చెప్పడం లేదు) గాంధియిజం ఎడ పెరిగిన విశ్వాసము, మార్క్సిజంలోని హింసా విధానం ఎడ, కమ్యూనిస్టు దేశాల్లోని అనణిచేత విధానం ఎడ వ్యతిరేకభావాలు కల్గడము జె. పి. ని సర్వోదయ ఉద్యమంలోకి పంపినవి. అందులో గొప్పగానే పరిణామాలు సాధించాడు. అయితే దేశంలో కాంగ్రెస్ పార్టీ నియంతృత్వ పాలనపై వ్యతిరేకత ప్రబలి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలనే కోర్కె ఏర్పడింది. జె. పి. 1975 లో ఆ ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించి నడిపాడు. జైలులో నానా హింసలకు గురి చేయబడ్డాడు. 1976 లో విడుదల యాయ్యాడు. ప్రతిపక్షాలలో ఐక్యతను కుదిర్చాడు. 1977 లో జనతా పార్టీని ఏర్పర్చాడు. అధికారం జనతా పార్టీ చేతుల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగింది. గాంధిజీ, లెనిన్ మావోసేటుంగ్‌ల వలె జయప్రకాశ్ మహోపురుషుడుగా కొనియాడబడుతున్నాడు అయితే మొరార్జీ జనతా ప్రభుత్వం జైప్రకాశ్ ఆశయాన్ని నెరవేరుస్తుందా లేదా అనేది చేసి చూడవల్సి ఉంది. జైప్రకాశ్ మార్గమే శ్రీ మొరార్జీకి, దేశానికి, ప్రజాస్వామ్యానికి జనతాపార్టీ మనుగడకు గాంధీయ సోషలిజం స్థాపించడానికి తగినది.

ఇంగ్లీషులో ఈ గ్రంథాన్ని ప్రముఖ భారతీయ జర్నలిస్టు, జె. పి. అనుంగు మిత్రుడు శ్రీ అజిత్ భట్టాచార్య గొప్పగా వ్రాశారు. తెలుగు అనువాదాన్ని శ్రీ బలరామిరెడ్డిగారు గొప్ప అభిమానంతో చేశారు. అయితే ద్వితీయ ముద్రణలో తెలుగును చక్కబర్చి ఇంకా గొప్పగా ప్రచురించ వలసిన అగత్య మున్నది. ఈ గ్రంథాన్ని వెలువరించిన దేశభక్తులు అజిత్ భట్టాచార్య జీ శ్రీ ఈదుల బలరామిరెడ్డి, కృతకర్త శ్రీ చింతపల్లి అచ్చయ్యగారు అభినందనీయులు ప్రతి దేశ భక్తుడు చదువవలసిన గ్రంథ మిది.

—బి. ఆర్. కె. రావు.

అందం

అందంగా వుట్టడం నిజంగా ఒక వరం లాంటిది. అందంగా వుండాలని అందరూ కోరుకుంటారు. చాలామంది అద్దం ముందు నిలబడినపుడు తమ అందాన్ని అదేపనిగా చూసుకుంటూ మురిసిపోతుంటారు. ప్రేమగాడు పెళ్ళికాబోయే భార్య అప్సరసలా అందంగా వుండాలని కలలుగంటాడు. కొందరు ఒరిజినల్‌గా అందంగా వుంటే, మరికొందరు అలంకారాలతో అందంగా కనబడేలా ప్రయత్నిస్తారు. ఒక్క స్త్రీ కాటుక, బొట్టు పెట్టుకుంటే చాలు. ఎంతో అందంగా తక్కగా కనిపిస్తుంది. మరోస్త్రీ ఎన్ని నగలు పెట్టుకున్నా నిండుగా వుండదు. అందానికి ఎంతోప్రాముఖ్యతవుంది కనుకనే రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అందాల పోటీలు నిర్వహించబడుతున్నవి.

అందంగా వుండటం అదృష్టంగా భావించినా, ఒక్కోసారి ఆ అందమే అనేక అరిషా లను తెచ్చిపెడుతుంది. అందంగా అలంకరించుకోవడం కూడ ఒక కళే. మేడిపండు నిగనిగలాడుతూ ఎంతో అందంగా కనిపించినా పాట్నపండా పురుగులేకదా. అదేవిధంగా కొందరు చూపులకు హుందాగా, అందంగా వున్నా, వాళ్ళ హృదయాలు మాత్రం పాషాణాలు. ఏ అందాన్నయినా సరే చూచి ఆనందించేంతవరకు బాగానే వుంటుంది. అంతకుమించిపోతే మరోవిధంగా దారితీస్తుంది.

నా అందానికి ఫలానా సబ్బు కారణం అంటూ సినీతారలతో వచ్చే ఎడ్వర్టయిజమెంట్లు అందరకూ తెలిసినవే. బుడి, బుడి నడకల చిన్నారి చిరునవ్వులతో తప్పటడుగులు వేసే ప్రాయంలో ఎంతో అందంగా ముద్దొస్తుంది. అసలు అందం అనేది చూసే కళ్ళను బట్టి వుంటుంది. ఒకరికి రంభలా కనిపించేది మరొకరికి రాక్షసిలా కనిపిస్తుంది.

పువ్వులు కొమ్మల కున్నంతవరకే ఆ చెట్లకు, కొమ్మలకు అందం. వాటిని తెంచేస్తే ఆ కొమ్మలు అందవిహీనమై వెంవెలబోతాయి. కోకిలగానం కమ్మనిదైనా దాని రూపం మాత్రం అందంగా వుండదు. ప్రకృతి ఎంత అందమైనదో, అంత భయంకరమైనది కూడాను. పిల్లాపాపలతో, శాంతి సౌభాగ్యాలతో తులతూగే యిల్లు ఎప్పుడూ అందంగా ఆనందంగా స్వర్గసీమలా వుంటుంది. అందుకే "అందమే ఆనందం, ఆనందమే జీవిత మకరందం" అని ఎవరో అన్నారు.

—పుగ్గు, మాధవరావు.

మహామనీషికి తుదముగు

ఆర్యా! వీరాల ప్రధాన రహదారి కూడలిలో ఒక నిలువెత్తు విగ్రహం ఎత్తైన స్తంభంపైవుంది. బట్టతో నిండా ముసుగువేసి కట్టబడి వుంది. ప్రక్కనే డాక్టర్ అంబేద్కర్ విగ్రహం అని వ్రాయబడిన బోర్డు వుంది. ఎంతో కాలంగా ఇలాగే వుంది. మహా మనీషికి ముసుగు కప్పిన వారెవరో! మరచిపట్టున్నారు.

యస్. నాగరాజు, స్కూళ్ళ ఇన్‌స్పెక్టరు, గొడవర్తివారిపేట, చీరాల.

ఇదా రాజకీయం అంటే?

ఆర్యా! చిక్‌మగళూరు ఎన్నికల సమయంలో ఆర్. యస్. యస్. అధ్యక్షులు శ్రీ దేవరస్ తమ సంస్థ ఎన్నికలలో పాల్గొనదని, ఎవరికీ సమర్థించే ప్రశ్నే లేదనీ, ప్రకటించారు.

ఇదే ప్రకటనను తీసికొని రెండు పార్టీలకు చెందిన నాయకులు పరస్పర విరుద్ధమైన ఆరోపణలు ఆర్. యస్. యస్. పై చేయుటము ఆశ్చర్యకరంగా కనబడుతుంది. జనతా నాయకుడు శ్రీమన్ రాజనారాయణులుంగారు ఆర్. యస్. యస్. జనతాకు పనిచేయలేదు. కాబట్టి జనతావారు ఆర్. యస్. యస్. ను బహిష్కరించాలని అన్నారు.

ఇదే విషయంపై ఇందిరా కాంగ్రెస్ నాయకుడు శ్రీ స్టీఫెన్ "ఆర్. యస్. యస్. కార్యకర్తలు దేశం మూలమూలలనుంచి చిక్కమగళూరు వచ్చి పనిచేస్తున్నారు. అయినా శ్రీ దేవరస్ తాము ఎన్నికల రాజకీయాలలో పాల్గొనము అనటం హాస్యాస్పదం"—అని ఆరోపణ చేశారు.

ఈ విధంగా తమ రాజకీయ ప్రయోజనాలకోసం తమ స్వార్థ విధానాలను సమర్థించు కోవటానికి ఆర్. యస్. యస్. లాంటి సాంస్కృతిక సంస్థను వాడుకోవటము గర్హనీయమైన విషయము.

ఇలాంటి రాజకీయాల వెనుక ఒక ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తుంది. సమాజంలోని ప్రతి కదలిక ఇలాంటి అలోచనలవల్ల రాజకీయ మయం అవుతుంది సర్వం సహ రాజకీయమే శరణ్యం అన్న దుర్బలత్వం నెలకొంటుంది. ప్రజలలో అకర్మణ్యత, నిర్వీర్యత పాదుకుటుంది. స్వచ్ఛందంగా దేశ హితాన్ని కాంక్షించే మనస్తత్వం చచ్చిపోతుంది.

మొన్నటి నియంతృత్వానికి 'ఏ' ఇచ్చి ఎదురు దెబ్బ తీయగలిగింది రాజకీయాలక తీతమైన ఆర్. యస్. యస్. లాంటి స్వచ్ఛంద సంస్థను రాజకీయపు వూబిలోనికి లాగ యత్నించడము మంచిదికాదు.

చైతన్యవంతులైన ప్రజ ఉన్నప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యము సుస్థిరంగా ఉండగలుగుతుంది. ఇంటిముందున్న మురుగు కాల్వనరంచి మొదలుకొని అన్ని సమస్యలకు రాజకీయము మాత్రమే పరిష్కారమనుకుంటే ప్రజలను చైతన్యవంతులనలేము.

కృష్ణారావు 4—2—117 గ్యాస్ మండి, సికింద్రాబాద్—3.

దురాచారములు

ఆర్యా! హరిజనులు, గిరిజనుల సమాజాన్ని పట్టి పీడిస్తున్న మూర్ఖ సనాతన సాంఘిక ఆచారములు, నమ్మకాలు ఇప్పటికీ మనకు స్వాతంత్ర్యం వచ్చి 31 సంవత్సరములు గడచినప్పటికీ అక్కడక్కడ మారు మూల గ్రామములలో ఇంకా ఇవి కాపురము చేస్తున్నాయంటే మనము ఆశ్చర్యపడవలసిందే. అగ్రజాతి వారి కుటుంబములో ఏ వక్కరూ పాటుపడినా పస్తు లేకుండగా హాయిగా జీవించగలరు. హరిజనులు తరితర బలహీనవర్గాల వారు ఇంటెలుపాడి కష్టించి పనిచేసినప్పటికీ కడుపునిండా ఏ ఒక్కపూట భోజనానికి నోచుకోనివారు ఎక్కువే. ఒకరికి తెలియకుండా మరొకరు ఈ దూబరాకు అలవాటు పడిపోయారు, పొవం పీరిలో బక్షరక కంటే అనైక్యకు తగ్గట్టు కొన్ని నూతన మూఢాచారాలు పరిధిలో గిరి గీసుకొని జీవించుచున్నారు. పండగలు పబ్బాలుపేర మితిమీరిన కాలాన్ని, ధనాన్ని దుర్వినియోగము చేసుకొని పొమరి తనానికి దాసోహము చేయు చున్నారు.

మనకు సహజంగా వల్లెపట్టు ప్రజాసీకములో ఇప్పటికీ గొంతెమ్మ, గౌరమ్మ, మొదలగు జాతరలు, సంబరాలు ముమ్మరముగా జరుపుకొనుచూ ఏనిపొట్లు మానిసేసి గారడీ, భజనలు, విచిత్ర వేషాలు వేయుచూ వూరూర తిరిగి చందాలు యాచించుట పరిపాటి అయిపోయినది. ఈ ఆచారము వ్యవహారముల పట్ల యావగింపు భావము కలిగి కాలానుకూలముగా మారిపోతున్నప్పటికీ కొందరు నిస్వార్థ సాంఘిక సేవ కార్యకర్తలు తీవ్రత సాంఘిక సేవ కార్యకర్తలు తీవ్రత సాంఘిక సేవ కార్యకర్తలు తీవ్రత

ఆదోని సమితిలో సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం

ఆదోని, నవంబరు 21:

ఆదోని సమితిలో సమగ్ర గ్రామీణాభివృద్ధికి, భూసార సంరక్షణ, వ్యవసాయాభివృద్ధికి రు. 2 లక్షల ఖర్చుతో ఒక పథకాన్ని చేపట్టినట్లు సమితి అధికారులు చెప్పారు.

ఈ పథకం క్రింద సమితిలోని చిన్న, సన్నకారు రైతులు ముఖ్యంగా భూములు పొందిన హరిజన, గిరిజనుల ప్రయోజనం కోసం వివిధ ప్రదర్శనా క్షేత్రాలు నెలకొల్పి ఎకరాకు రు. 700 సబ్సిడీ చొప్పున సంకర జాతి జొన్న, సజ్జ, గోధుమ వంటి పైర్లు పండుకు తోడ్పడుటకుగాను 10 నుంచి 20 ఎకరాల విస్తీర్ణంలో 450 ఎకరాల చేరకు రు. 90,000 సబ్సిడి మంజూరు చేశారు. అరు తడి భూములకు 45 ప్రదర్శనా క్షేత్రాలు నెలకొల్పి ఎకరాకు రు. 700 చొప్పున రు. 9,000 కేటాయించడం జరిగింది.

స్ప్రేయర్లు, డస్టర్లు, సస్యరక్షణ 10 యూనిట్లు 10 మందికి రు. 4,000 ప్రదర్శనా క్షేత్రాల నిమిత్తం 45 మందికి 45 యూనిట్లు రు 9,000, 30 నూతన బావులు నిర్మాణానికి 30 మందికి రు. 3 లక్షలు మంజూరు చేయటం జరిగింది.

ఎద్దులు, ఎడ్లబండ్లకు గాను 50 మందికి 50 యూనిట్లుకుగాను 1,25,000, 85 మందికి 85 పాడి ఆవుల యూనిట్లుకుగాను రు.3,40,000, 50 మందికి 50 గొర్రెల యూనిట్లు మంజూరు అయింది. 25 ఎకరాలలో నత్త గ్రామం పెంచుటకుగాను 25 మందికి రు. 5000 కేటాయించారు.

గ్రామీణ పరిశ్రమలు 20 వడ్రంగి యూనిట్లు 20 మందికి రు. 10 వేలు, బ్లాక్ స్మిత్ 6 6 గురికి యూనిట్లుకు రు. 4,800, చెప్పులు కుటు వారికి ఐదు గురికి(5 యూనిట్లకు)రు. 5 వేలు మంజూరు శారు. సహకార సంఘంలో సభ్యులుగా రడానికి 500 మంది కి రు. 40 ప్రకారము . 20,000 కేటాయించారు.

చిన్నతుంబళంలో 200 చేపపిల్లల పెంపకానికి రు. 2 వేలు, ఇందు వలలు కొనుటకు రు. 1,630—50 శాతం సబ్సిడీలో మంజూరు చేశారు.

భూసార సంరక్షణకుగాను పొలాల చుటు కట కటు కొనుటకు రు. ఒకలక్ష కేటాయించారు. (స్వ.వి.)

విశాఖ కె. జి. ఆస్పత్రి నర్సుల ఆత్మహత్యయత్నం

విశాఖపట్నం, నవంబరు 22:

శనివారం నుండి జాడ తెలియకుండా పోయిన, కింగ్‌జార్జి ఆస్పత్రికి చెందిన ఇద్దరు నూ డెంటు నర్సులు విజయనగరంలో ఒకలాడ్జి గదిలో స్పృహ లేని స్థితిలో కనపడ్డారు. వారిని ఆస్పత్రిలో చేర్చినట్లు అధికారులు తెల్పారు.

వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ నర్సులు ఆదివారం ఒక లాడ్జింగ్ హౌస్‌లో గది తీసుకున్నారని, మర్నాడు వారి గది తలుపు తటి నప్పుడు బదులు రాక లాడ్జి సిబ్బంది పోలీసులకు తెల్పారని, వారు వచ్చి తలుపులు బద్దలు కొటి చూడగా నర్సులు స్పృహలేని స్థితిలో కనబడ్డారని, తాము ఆత్మహత్య చేసుకుంటున్నటు వారు వ్రాసిన లేఖ వారి ప్రక్కనే, ఉన్నదని పోలీసులు తెల్పారు.

హైదరాబాదు, నవంబరు22

యూరియా బస్తాలను తీసుకుని వెళ్తున్న ఒక లారీ,టూరిసు బస్సు ఒకదానితో ఒకటి ఢీకొనడంతో లారీ డ్రైవరు, లారీలోని మరో ఐదుగురు అక్కడికక్కడ మరణించారు. టూరిసు బస్సు డ్రైవరు, పదకొండు మంది ప్రయాణికులు గాయపడ్డారు. డ్రైవరును, ఇద్దరు ప్రయాణికులనుఆస్పత్రిలో చేర్చారు. ఈ సంఘటన గుంటూరు రోడ్డు మీది రావర్లపాడు టాంకు వద్ద జరిగింది.



ఇటీవల నల్గొండలో బలహీన వర్గాలకు రుణాలు, పట్టాలను గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం పంపిణీ చేస్తున్నప్పటి దృశ్యం.

కమీషన్ దర్యాప్తు కొనసాగింపునకు వీలుగా శ్రీలంక ప్రభుత్వం బిల్లు ఆమోదం

కొలంబో, నవంబరు 22:

శ్రీమతి సిరిమావో బండారునాయకే ఏడేండ్లపాలనలో జరిగినటు చెప్పబడుతున్న అత్యాచారాల దర్యాప్తుకు నియమించబడిన ప్రత్యేక అధ్యక్ష సంఘం తనపని తిరిగిప్రారంభించాలని సూచించే సవరణ బిల్లును పార్లమెంటులో ఐక్య జాతీయ పక్షం ప్రవేశపెటి ఆమోదింపజేయగలిగింది. ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.

ముగ్గురు న్యాయమూర్తులు సభ్యులుగా వున్న ఈ సంఘం గత ఆగసు నుంచి సాక్ష్యం నమోదు చేస్తున్నది. కాని ఆ సంఘం ఏర్పాటు చెల్లదని కోరు వారు శ్రీమతి బండారునాయ దరఖాస్తుపై తీర్పునిచ్చారు. బిల్లుకు 123 వోట్లు అనుకూలంగా, 14 వ్యతిరేకంగా వచ్చాయి. ఏడు గంటలలో బిల్లు పరిశీలన, ఆమోదం జరిగాయి. తమిళ ఐక్య విమోచన సమితి, శ్రీ లంకఫ్రీడం పార్టీ వ్యతిరేకించాయి.

వెనుకటి కమీషన్ ప్రాసీడింగ్సును ఈ బిల్లు చట బద్ధం చేస్తున్నది. అప్పీలు కోరు తీర్పును త్రోసిపుచ్చుతున్నది. కమీషన్ సభ్యు లెవరిపైనా కోరు లో సివిల్, క్రిమినల్ చర్యలు ఎవరూ తీసుకోవడానికి వీలు లేదని నిర్దేశిస్తున్నది. కమీషన్ అధికారులకు కూడా ఈ సౌకర్యం వర్తిస్తుంది.

చోప్రా పిలల హత్య కేసు: డిశంబరు 5 న సాక్ష్యాల నమోదు

న్యూఢిల్లీ, నవంబరు 22:

చోప్రా పిల్లల హత్య కేసులో తాముదోషులం కామని బిల్లా, రంగాలు అదనపు సెషన్సు జడ్జి శ్రీ డి. సి. అగర్వాల్ కోర్టులో వాదించారు.

వారిరువురిమీద జడ్జి, ఆరోపణలను రూపొందించారు. ప్రాసిక్యూషన్ సాక్షుల సాక్ష్యాలు నమోదు చేయడం డిశంబరు5న ప్రారంభిస్తారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున 155 మంది సాక్ష్యం పరిశీలించాల్సి ఉంటుంది.

కొన్ని రాష్ట్రాల అభివృద్ధిపట్ల అశ్రద్ధ: రాష్ట్రపతి ఆవేదన

పానాజి, నవంబరు 21:

అభివృద్ధి పథకాల విషయంలో కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేయుటం, కొన్ని రాష్ట్రాలకు ప్రాముఖ్యత ఇవ్వటం పట్ల రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు.

ఇక్కడకు 20 కి.మీ. దూరాన గల సపోరా నదిపై నిర్మించే వంతెనకు రాష్ట్రపతి శంకుస్థాపన చేశారు. అస్సాంలో 800 మీటర్ల పొడవున బ్రహ్మపుత్రానది ప్రవహిస్తున్నప్పటికీ దానిపై నిర్మించే మొదటి వంతెనకు ఇటీవలే, అది అనేక సార్లు విజ్ఞప్తులు చేసిన పిదపనే ప్రధాన మంత్రి శ్రీ మురార్జీదేశాయ్ శంకుస్థాపన చేశారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

తాము రెండుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన ఆంధ్రప్రదేశ్‌లో 1962 వరకు కృష్ణా, గోదావరి నదులపై వంతెనలు నిర్మించలేదని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు రికనుక గుజరాత్‌లో కాని, ఉత్తరప్రదేశ్‌లో కాని ఉన్నట్లయితే ఇంత ఆలస్యం జరిగేది కాదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

పానాజీ, బొంబాయిల మధ్య 17 కి.మీ. పొడవున రు. 3 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ వంతెన నిర్మాణం 5 సంవత్సరాలలో పూర్తి అవుతుంది. అంచనా వేసిన ఖర్చుతో సకాలంలో వంతెన నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని శ్రీ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

అక్టోబర్ నుండి రైల్వేలో సరుకు రవాణా పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 21:

సరుకుల రవాణా విషయంలో రైల్వేలు గత అక్టోబరు నుండి పుంజుకుంటున్నాయనీ, సంవత్సరాంతానికి సమం భర్తీ కాగల దనుకుంటున్నామనీ రైల్వేమంత్రి శ్రీ మధు దండావతే లోక్‌సభకు తెలియజేశారు.

శ్రీ సురేంద్ర విక్రమ్, తదితరులు లడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ దండావతే సరుకుల రవాణా రైళ్ళనుండి రోడ్డు రవాణాకు తరలుతున్నదనీ, సరుకులను రైళ్లు సక్రమంగా భద్రంగా రవాణా చేయగలవన్న నమ్మకం ప్రజలలో తగ్గిపోవటమే యిందుకు కారణమనీ చేయబడిన ఆరోపణను ఖండించారు.

రైలు వాగన్లకు డిమాండ్ విపరీతంగా వుందనీ, డిమాండ్‌ను ఎదుర్కొనలేక పోతున్నామనీ ఆయన అన్నారు.

సంవత్సరపు మొదటి ఆరు నెలలలో రైలు రవాణా మామూలుగా తగ్గుతుందనీ, అక్టోబరు తరువాత పెరుగుతుందనీ ఆయన అన్నారు. సాధారణ బడ్జెట్ ద్వారా విధించబడే కొత్త పన్నులు, తదితరాల కారణంగా రైల్వే రవాణా మొదటి ఆరు నెలల్లో తగ్గుతుందని ఆయన వివరించారు.

సభా పతే అభ్యంతరం చెప్పిందెప్పుడు?

న్యూఢిల్లీ, నవంబరు 22:

లోక్‌సభలో ఎప్పుడూ సభ్యులు లేవదీసే అభ్యంతరాలను వింటూ కూర్చునే సభాపతే ఛాళ ఒక సందర్భంలో అభ్యంతరం చెప్పాల్సి వచ్చింది.

శ్రీ వసంత సాఠే ఎప్పుడూ అసందర్భమైన విషయాలనే సభలో లేవదీస్తారని వాకా రవాణా శాఖ సహాయమంత్రి శ్రీ చాంద్‌రామ్ అన్నప్పుడు సభాపతి శ్రీ కె. ఎస్. హెగ్డే అందుకు అభ్యంతరం తెలిపారు. "శ్రీ సాఠే సభలో అసందర్భమైన విషయాలు తప్ప మరేమీ ప్రస్తావించరు. అందుకు అభ్యంతరం చెపుతున్నాను. అది చెప్పాల్సింది నేనే, మీకు కాదు" అని రేవు కార్మికుల సమ్మెపై సభలో చర్చ సందర్భంలో ఆయన

రాయలసీమలో మల్బరీ సాగు అభివృద్ధి కార్యక్రమం

కర్నూలు, నవంబరు 22:

రాయలసీమ మల్బరీ సాగుబడిని ప్రస్తుతం ఉన్న 12,000 ఎకరాల నుంచి 20 వేల ఎకరాలకు పెంచదలచినట్లు జవుళి శాఖా మాత్యులు శ్రీ పి. వి. చౌదరి పత్రికా విలేకరులకు చెప్పారు. ఈ విధంగా చేసినట్లయితే అదనంగా 4 కోట్ల పట్టు పురుగులను అదనంగా సంపాదించవచ్చునని ఆయన తెలిపారు.

ప్రస్తుతం 2 కోట్ల పట్టు పురుగులు రాయలసీమలో ఉత్పత్తి అవుతున్నాయన్నారు. మిగిలిన 1.3 కోట్ల పట్టు పురుగులు కర్నాటక నుంచి ఉత్పత్తి అవుతున్నాయి. కర్నాటకలోని కేంద్ర పట్టు కొనుగోలు సంస్థ పెనుకొండ, మడకశిర, హిందూపురం, ఆత్మకూరు, చిత్తూరు జిల్లాలో ఒకటి పట్టు కొనుగోలు కేంద్రాలను తెరువగలదని ఆయన తెలిపారు. పట్టు ఉత్పత్తిదారులకు మార్కెటులో ఎదురయ్యే సమస్యలు తీరటానికి ఈ కొనుగోలు కేంద్రాలు చక్కగా సహకరించగలవని మంత్రి శ్రీ పి. వి. చౌదరి చెప్పారు.

అనంతపురం జిల్లాలో ఉత్పత్తి అయ్యే పట్టు పురుగు కాయలు ముడిసిలు తయారు చేయటానికి తీసుకెళ్ళబడుతున్నవన్నారు.బర్మా శరణార్థుల పునరావాసానికై కరీంనగరు జిల్లాలోని అంతర్గాం స్పిన్నింగ్ మిల్లును ప్రయివేటు యాజమాన్యానికి అప్పగించి త్వరలో తెరుస్తామని ఆయన అన్నారు. కుంటుపడిన అన్ని స్పిన్నింగ్ మిల్లులు తిరిగి నడిపేటానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలియచేశారు. (స్వ.వి.)

ఆళ్ళగడ్డ తాలూకాలో రెండు హత్యలు

కర్నూలు, నవంబరు 22

ఆళ్ళగడ్డ తాలూకా పెద్ద పారయపల్లి గ్రామంలో మాలా ఆనందరావు అనే వ్యక్తి గత శనివారం తన భార్య జయమ్మను కొట్టి చంపినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

ఆనందరావు తన భార్యపీలాన్ని శంకించి రోకలితో కొట్టినట్టు ఆరోపణ. ఆళ్ళగడ్డ ఆస్పత్రిలో జయమ్మ మరణించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆళ్ళగడ్డ తాలూకాలోనే పెద్ద కంబలూరు గ్రామంలో శాంతిపల్లి రాజమ్మ అనే వ్యక్తిని 15వ తేదీరాత్రి కొందరుకలసి హత్యచేసినట్టు పోలీసులు తెలిపారు. రాజమ్మ మృతదేహాన్ని గ్రామంలోని ఎల్. క్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పడవేశారట.

సిరివేలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్లోరా అవినాష్ కూడా ఇపుడు రు. 150 కు అమ్మబడును

పేటపోలెం గ్రామపంచాయతి

ROC No. 400/78 A3 Dt. 20.11.78

టెండరు నోటీసు

ప్రకాశంజిల్లా, పీరాల తాలూకా, పేటపోలెం గ్రామపంచాయతీకి తాగునీటి పథకానికి బావులకు 8—12—78వ తేది సాయంత్రము 4 గంటలకు కార్యనిర్వహణాధికారి గారివేగాని, వారి అనుమతి పొందినవారివేగాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రము గం 4—30 నిమిషములకు పోటాపోటీగా టెండరుదారులు సమక్షములో టెండర్లు తెరవబడును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలు వేళలయందు తెలిసికొనవచ్చును.

వ.నెం.	వివరము	తెల్లింపుచేయవలసిన డబ్బు
1.	1978—79 సంవత్సరమునకు పబ్లిక్ హెల్త్ సిబ్బందికి దుస్తులు సప్లయి చేయుట.	రు. 100—00
2.	1978—79 సంవత్సరమునకు పబ్లిక్ హెల్త్ సిబ్బందికి పాదరక్షలను సప్లయి చేయుట.	25—00

(సం.) అ. అనంతకృష్ణ శర్మ,
కార్యనిర్వహణాధికారి

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna, Phones : 36992, 35867.

ఏజెంట్లు కావలెను (300)

ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సాలో ఆకర్షణీయమైన కమిషన్ / బోనసుపై ఏజెంట్లు కావలెను.

మీ విరామ సమయంలో మీ ప్రాంతంలోనే పనిచేసి నెలకు రు. 500/- నుండి రు. 3000/- వరకు సంపాదించవచ్చును.

ఉచిత లిటరేచరుకు సమీపంలోని మా బ్రాంచిని లేదా మమ్ములను సంప్రదించండి/వ్రాయండి.

For more details contact or write to
GUJARAT SAVINGS

Regional offices:
BANK-1-761, Street, Kotla, Opp. Taj Hotel, HYDERABAD-1. Tel: 57406
Gandhi Nagar Kotwari Building Basant Road, VIJAYAWADA. Tel: 72152.
Dr. S.N. Sahu Building, Rani Hat, CUTTACK 7

No.22, 9 Sankrapuram, Station Road, VISAKHAPATNAM-530 016
1-6-51, Marble Road, Near Clock Tower, Jagityal P.O., KARIMNAGAR.
Dr. Subbaiah's clinic, Gandhi Chowk, NIZAMABAD.
1-8-5, Street Road, KARIMNAGAR.
Rastrapati Road, NALGONDA
3-9-27, Shah Bazar, MEHABOOBNAGAR.
D. No. 23/11-40, Nerala Bldg., Eluru-Bazar GUNTUR-3.
16/177, Nehru Road, KURNOOL.
8-24-151, K.V.P. Bldg., Main Road RAJAHMUNDRY.
Bose Road Opp. Ramakrishna Theatre TENALI
Subhash Road, KAMAREDDY.
#1, Chandulal Building, 111 Sanjivi Dev Road, Opp. Commandal, SECUNDERABAD-500 003
P.V.N. Mansion, Sathyanjan Street, CHITTOOR
Near Ashok Talkies P.O. NIRMAL.

Jogu. Cashin Cash Track Road ONGOLE.
21-198, Sourav Filair-Sahab Street, CUDDAPAH.
P.R. Rao Bldg. Main Road, KAKINADA
Raja Building, 3rd floor, Opp. Municipal Bus Stand, SRIKAKULAM.
7-142, Prakash Road, ANANTAPUR.
15, J.V. Muncipal Buildings, Trunk Road, NELLORE.
6-3-51, Sunder Talkies Road, KHAMMAM.
Abaya Vilas, Main Road, MACHILIPATNAM-521 001.
Ganesh Bhavan Hanamkonda Chowrasta, WARANGAL-506 001.
College Road, KADIRI
Door No.5/6 A, Gandhi Road, PRODDATUR-516 360.
Municipal Building, Up Stairs, Room No. 2 ADONI.
Urban Bank Road, Near Batam BERHAMPUR-ORISSA.
Dr. S.N. Sahu Building, Rani Hat CUTTACK-7

BRANCHES ALL OVER INDIA
H.O. 518, Kalbadevi Road, BOMBAY-400 002. Tel: 310805—310533.

శ్రీదేవి గ్రూపు మొదటి డ్రా 31—12—78 న హైదరాబాద్‌లో జరుగును. డ్రా సమయము, స్థలము త్వరలో ప్రకటిలపబడును.



మీ వరి పంటను కాండము తొలుచుపురుగు లేక తెల్లకంకి పురుగు నాశనం చేస్తున్నారా ?



వెంటనే
డిమెక్రాన్‌ను
పిచికారి చేసి శక్తివంతముగా అరికట్టండి

డిమెక్రాను ఎకరమునకు కావలసిన మోతాదును ఇతర మందులతో పోల్చిన డిమెక్రానుకు అయ్యే ఖర్చు తక్కువ

• డిమెక్రాను అంతర్వాహిక శక్తి కలిగినది కావున మొక్క అంతట వ్యాపించి కాండము తొలుచుపురుగులను శక్తివంతముగా నిరోధించును.
• డిమెక్రాను వర్షముచే కడిగివేయబడదు.
• రైతులకు ఉపయోగపడుచేపలకు డిమెక్రాను హానికలిగించదు.

అరుచుమడుచు పురుగులను, దోమను శక్తివంతముగా అరికట్టుటకు డిమెక్రాను, సువాను మిశ్రమమును పిచికారి చేయండి.
పంటపై పురుగులలో బాటు అగ్గి తెగులు కనిపించిన ఎడల పైమందు నీటిలో కుమాస్ యల్‌ను కూడ కలపి పిచికారి చేయండి.

సిబా-గాయగీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాదు/సికిందరాబాదు లందు సేల్సు ఆఫీసులు : 69, రాష్ట్రపతి రోడ్ (టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి ఎదుట) సికిందరాబాద్. ఫోన్:70870 ★ సాగర్ వ్యూ, క్రిందిఅంతస్తు, లిబర్టీ టాకీస్‌వద్ద, హైదరాబాద్. ఫోన్:63857

మాకు డీలర్లు లేరు. మీ ECTV ని మా సర్వీసు సెంటరు ద్వారా సర్వీసు చేయబడేటట్లు చూసుకోండి.











డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పెయింట్స్ ఉద్యోగాలకు రిక్రూట్‌మెంటు

డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా నియమించుటకు డిప్యూటీసూపరింటెండెంట్ అఫ్ పెయింట్స్—4 ఉద్యోగాలకు కమిషన్ దరకాస్తులను కోరియున్నది. ఈ ఉద్యోగాలకు యెక్కువ సంఖ్యలో అభ్యర్థులు దరకాస్తు చేసియున్నందున "అభ్యర్థులకు సూచనలు"లోని 5 పేరాలో పేర్కొనబడిన క్రింద అభ్యర్థుల బాధితాను బట్టి మాత్రమే ప్రయత్నంలో వ్రాతపరీక్ష రూపంలో ఒక స్క్రీనింగ్ టెస్టును నిర్వహించుటకు కమిషన్ నిర్ణయించినది. వ్రాతపరీక్ష—జనవరి నాలెడ్జి మరియు వ్యాసరచన (ఒక్కొక్కటి రెండు గంటల వ్యవధితో) రెండు పేపర్లు కలిగియుంటుంది. ఈ పరీక్షలు 31 డిసెంబరు 1978 తేది ఆదివారంనాడు హైదరాబాద్‌లో నిర్వహించబడును.

అభ్యర్థులు పరీక్షలను ఇంగ్లీషు లేదా తెలుగులో జవాబులు వ్రాయవచ్చును. పరీక్ష నిర్వహించే సమయము, ప్రదేశము, మొదలైన వివరాలు అర్హతగల అభ్యర్థులకు త్వరలోనే తెలియపర్చబడును.

ఆంధ్ర సచిత్ర వార పత్రిక చదవండి

APPSC Advt. No. 26/78

ఏ.పి. పబ్లిక్ హెల్త్ సబార్డినేట్ సర్వీస్‌లో డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా ఎంటమాలజికల్ అసిస్టెంట్స్‌గా 15 నియామకములకు దరకాస్తులు కోరబడుతున్నవి.

అర్హతలు: —1. ఒక యూనివర్శిటీ నుంచి జువాలజి లేక అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఒక డిగ్రీ లేదా

2. కలకత్తా యూనివర్శిటీ నుంచి పబ్లిక్ హెల్త్‌లో బి. ఎస్. ఎమ్‌సి. డిగ్రీ లేదా డిప్లమో. లేదా

3. బి. ఎస్‌సి. (పబ్లిక్) హెల్త్‌లో ఒక డిగ్రీ. లేదా

4. వైద్యకళాశాలలో శానిటరి ట్రైనింగ్ కోర్సులో 1 సంవత్సరము శిక్షణతో కూడిన స్పెషల్ కోర్సును పూర్తిచేసి సర్టిఫికేటుండి కోర్సు చివర్లో పబ్లిక్ హెల్త్‌లో డైనెస్సియేట్ పరీక్షను వుత్తీర్ణులై యుండవలెను.

వయసు : 1—1—1978 నాటికి 32 సంవత్సరములు.

జీతంస్కేలు : రు. 480—900.

గమనిక : స్థానిక అభ్యర్థులకు రిజర్వేషను పద్ధతము వర్తించును.

ముగింపు తేది 21-12-78

పూర్తి వివరములు, దరకాస్తు ఫారముకోసం సెక్రటరీ ఆంధ్రప్రదేశ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదు వారికి అర్జీ పెట్టుకోవలెను. సదరు అర్జీతోబాటు అప్లికేంటు పెరు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదు వారిపేర 23-11-78 అటుతర్వాత తీసుకున్న రు. 2-50 విలువగల క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుమనియార్డరు పంపవలెను. కమిషన్ కార్యాలయం కవుంటరులో 1 రూపాయి నగదుగా చెల్లించికూడా ఫారములు పొందవచ్చును. కాని కమిషన్ కార్యాలయం సేల్సు కవుంటరులో పోస్టల్ ఆర్డర్లు అంగీకరించరు

గమనిక : — దరకాస్తు ఫారములు కమిషన్ ఆఫీసు కవుంటరులో మ. 2 గం. నుండి 5 గం. వరకు మాత్రమే ఖరీదుకు లభించును.